RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 4 డిసెంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:155




## హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం రేవంత్ రెడ్డి



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో 262.78 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ గడ్డంవివేక్ వెంకటస్వామి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఇతరప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు:

44.12 కోట్ల రూపాయలతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం.

45.15 కోట్ల రూపాయలతో హుస్నాబాద్‌లో ఏర్పాటుకు శంకుస్థాపన.

20కోట్లరూపాయలతో హుస్నా బాద్ మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు.

8.60 కోట్ల రూపాయలతో RTA యూనిట్ కార్యాలయం.

86 కోట్ల రూపాయలతో హుస్నాబాద్ అర్బన్ - కొత్తపల్లి ప్యాకేజీ-1 లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణం.

58.91 కోట్ల రూపాయలతో హుస్నాబాద్ - అక్కన్నపేట 4 లైన్ల రహదారి నిర్మాణం.

త్వరలోనే మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. 'ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు' లో భాగంగా హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రిశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.

హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గౌరెల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. గడీలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా సర్దార్ పాపన్న గౌడ్ నాయకత్వంలో బహుజనుల రాజ్య స్థాపనకు ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టారని ఆ ప్రాంత ప్రాధాన్యతను గుర్తుచేశారు.

తెలంగాణ మలిదశ ఉద్యమానికి కరీంనగర్ జిల్లా అండగా నిలిచిన తీరు, శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన మాట, తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలని డిసెంబర్ 3 న తెలంగాణ కోసం శ్రీకాంతా చారి బలిదానం చేసుకున్న ఘటనను ముఖ్యమంత్రి గారు ప్రస్తావిస్తూ, శ్రీకాంతా చారి ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.



ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో భవిష్యత్తులో తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి వ్యవసాయ రంగంలో 1.04 లక్షల కోట్ల రూపాయలను వెచ్చించినట్టు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల భర్తీ.. ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ గడ్డం వివేక్ వెంకటస్వామి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూభారతిలో నియమ నిబంధనలు కఠినతరం: మంత్రి పొంగులేటి



హైదరాబాద్ డిసెంబర్ 3 భూభారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భయంకరమైన ధరణిని బంగాళఖాతంలో వేస్తామని గతంలో చెప్పామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూభారతి తయారు చేశామని, 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించామని తెలియజేశారు. తమ ప్రభుత్వం వచ్చాక.. ధరణిలో ఉన్న అనేక సిక్రెట్ లాకర్లను ఓపెన్ చేశామని, కొన్ని దశాబ్దాల నుంచి ఉన్న సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని అన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు పంపిణీ చేస్తామని శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఐదు రెవెన్యూ గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అభద్రతతో ఉన్న రైతులకు భూభారతి ద్వారా భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. మొదటి విడతలో 3,490 మందిని సర్వేయర్లుగా నియమించామని, రెండో విడతలో 2,500 మందిని సర్వేయర్లను నియమించనున్నామని అన్నారు. మొదటి విడతలో సర్వేల కోసం 400 రోవర్లను కొన్నామని, ఆలస్యమైనా భూభారతి వ్యవస్థను మరింత పటిష్టంగా రూపొందిస్తామని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ప్రజాబలం

4 డిసెంబర్ 2025 గురువారం

# ఆర్థిక వృద్ధిలో దూసుకెళ్తోన్న భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బలంగా, స్థిరంగా పెరుగుతున్నదని తాజా లెక్కలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. జీడీపీ భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో 5.6% వృద్ధి చెందింది ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. మునుపటి త్రైమాసికంలో 7.8% నుంచి కోలుకుంది. భారతదేశ రెండవ త్రైమాసిక జీడీపీ డేటా విడుదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతం పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ ధరల వద్ద జీడీపీ రూ.48.63 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.44.94 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.2 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు జీడీపీ, ప్రస్తుత ధరల వద్ద జీడీపీ రూ.85.25 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.78.40 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతోంది.ముఖ్యంగా ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఎకో సిస్టమ్.. వేగంగా విస్తరిస్తుండడం ఈ వృద్ధికి అద్దం పడుతోంది. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసుల, అల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ వంటి పెట్టుబడులు గత 10 ఏళ్లలో 31.24% తో పెరుగుతున్నాయి. 2015లో ఈ పెట్టుబడులు రూ. 1.54 లక్షల కోట్లు ఉండగా.. 2025లో పరాయ పెట్టుబడులు: రూ. 23.43 లక్షల కోట్లకు చేరాయి.ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆర్థిక పరిస్థితులు, అనిశ్చితులు పెట్టుబడిదారులను సంప్రదాయ ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి బయటకు నడిపించి, కొత్త ప్రత్యామ్నాయాల వైపు మళ్లించాయి. స్టార్టప్ వ్యవస్థాపకులు, ప్రొఫెషనల్స్, యువ పెట్టుబడిదారులు మాత్రమే కాదు? చిన్న పట్టణాల్లో కూడా ఆల్టర్నేటివ్ పెట్టుబడులపై ఆసక్తి భారీగా పెరుగుతోంది. పరిశ్రమ పదేళ్లలో 1.27 లక్ష కోట్ల నుంచి 8.37 లక్షల కోట్లుకు ఎగబాకింది అంటే.. ఎంత డెవలప్‌మెంట్ ఉందో అర్థం చేసుకోవచ్చు. పరిశ్రమ రంగం కూడా 49.23% తో అత్యంత వేగంగా విస్తరణ చెందింది.ఇక దేశంలో గృహ వినియోగ వంట గ్యాస్ వినియోగం కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ తాజా గణాంకాల ప్రకారం 2024?25లో దేశవ్యాప్తంగా గృహ గ్యాస్ వినియోగం 31.3 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరింది. ఇది కేవలం డిమాండ్ పెరుగుదలకే సంకేతం కాదు? సురక్షిత, శుభ్రమైన వంట ఇంధనాల వైపు దేశం మొగ్గు చూపుతున్నట్టు కూడా సూచిస్తోంది.గత ఇరవై ఏళ్లలో దేశంలో గ్యాస్ వినియోగం దాదాపు మూడు రెట్లు పెరిగింది. 2004?05లో 10.2 ఎంఎంటీ, 2013?14లో 16.3 ఉండగా.. పెద్ద ఎత్తున పెరుగుదల గత దశాబ్దంలోనే నమోదైంది. 2024?25 నాటికి వినియోగం 31.3 ఓటికి చేరి? 2013?14తో పోలిస్తే రెండింతలకు పైగా పెరిగింది. మోదీ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా గ్యాస్ కనెక్షన్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఉజ్వల పథకం ద్వారా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో వంట గ్యాస్‌ను వినియోగించడం ప్రారంభించాయి. అదనంగా దేశంలోగ్యాస్ సరఫరా వ్యవస్థ గణనీయంగా బలోపేతమైంది. రిఫైనరీ సామర్థ్యం పెరగడం, పెద్ద గోదాములు, మెరుగైన పంపిణీ నెట్వర్క్ కారణంగా గ్యాస్ రీఫిల్ అందుబాటు సులభమైంది. ఇటీవలి కాలంలో గ్యాస్ ధరలు తగ్గటం కూడా డిమాండ్‌పై ప్రభావం చూపింది.ఈ నెలలో గృహ ఎల్ పీజీ ధరల్లో మార్పు లేకపోయినా, కమర్షియల్ గ్యాస్ ధరలు మాత్రం తగ్గాయి. మూడీస్ రేటింగ్స్ 2025 లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం దేశీయ వృద్ధి దాని ఆర్థిక స్థితిస్థాపకతను బలపరుస్తాయని మూడీస్ తెలిపింది. సెప్టెంబర్ చివరలో ఊూ రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశ జీడీపీ వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని ాఃఎ పరిశోధన నివేదిక అంచనా వేసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధికి ప్రధానంగా వ్యవసాయ రంగం మంచి ప్రదర్శన, వాణిజ్యం, హోటల్, ఆర్థిక, రియల్ ఎస్టేట్ వంటి సేవలు కూడా దోహదపడ్డాయి. దేశ జీడీపీ లో గతంలో అత్యధిక వృద్ధి రేటు 2024 జనవరి-మార్చిలో 8.4 శాతంగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో చైనా జిడిపి వృద్ధి 5.2 శాతంగా ఉండటంతో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది 2024-25 ఏప్రిల్-జూన్ కాలంలో 1.5 శాతం నుండి పెరిగింది.విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను జీడీపీ సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం (ఔూ) డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తం దేశ జీడీపీ 8.2 శాతం చొప్పున పెరిగింది.

# హైదరాబాద్ లో గ్లోబల్ సమ్మిట్ ప్రధానిని ఆహ్వానించిన సీఎం రేవంత్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రత్యేకంగా ఆహ్వానించారు.

ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఢిల్లీ పార్లమెంట్ భవన్ ప్రధానమంత్రి కార్యాలయంలో శ్రీ మోదీ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, తనవంతుగా తెలంగాణ దేశ ఆర్థిక ప్రగతిలో తోడ్పాటును అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రం రూపొందించినట్టు ముఖ్యమంత్రి వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని సమగ్రమైన ప్రణాళికలతో రోడ్ మ్యాప్‌ను రూపొందించినట్టు చెప్పారు.

వివిధ రంగాల్లో నిష్ణాతులు, నిపుణులు, నీతి



ఆయోగ్ సలహా సూచనలను క్రోడీకరించి మేధోమథనం అనంతరం విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు చెప్పారు.

తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఫలితాలు సాధించడంలో, అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధానమంత్రి ని కోరారు.

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిందని, రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఆర్థిక పరమైన అనుమతులు, అలాగే దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.

రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.



**ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.**

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్‌గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్? 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు.

సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరు కావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

పార్లమెంట్ లో వీరిద్దరిని సీఎం విడివిడిగా కలుసుకున్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు ఉన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ గురించిన లక్ష్యాలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు.





## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు..

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



గత 10 సంవత్సరాలుగా విధ్వంస పాలన జరిగింది..

అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించేలా ముఖ్యమంత్రికి చేదోడు వధోడు లా ఉండాలి

గ్లోబల్ సమ్మిట్ దేశానికి కాదు ప్రపంచ దేశాలకి వన్నె తెస్తుంది..

ఉమ్మడి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు..

ఉత్తర తెలంగాణ కి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది..

లక్ష కోట్లు వ్యవసాయానికి ఖర్చు చేశారు..



ఢిల్లీ: హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని కేంద్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు..పార్లమెంట్ లో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం కలిశారు.ఈ సందర్భంగా సమ్మిట్ లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి కేంద్ర మంత్రికి డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# తెలంగాణ గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని హైదరాబాద్ గవర్నర్ బంగ్లాలో బుధవారం మర్యాద పూర్వకంగా టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు కలిసారు. ఈ సందర్భంగా గవర్నర్ ని స్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలను టిటిడి ఛైర్మన్ అందించారు. టిటిడిలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేషుగ్గా ఉన్నాయని గవర్నర్ అభినందించారు. గౌరవనీయులు గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడును కోరారు. త్రిపురలో శ్రీవారి ఆలయానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణాన్ని టిటిడి చేపడుతుందని తెలిపారు.

# అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపునీరు ఆగకుండా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయండి

### మ్యాన్ హోల్స్ వద్ద బ్యారికేడ్స్ ఏర్పాటు చేయండి
### ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య.



దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయాలని, మ్యాన్ హోల్స్ ఉన్న బ్యారికేడ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తుండడంతో బుధవారం ఉదయం నగరంలో అండర్ బ్రిడ్జిలను, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలని తెలిపారు. చిన్న కాలువల్లో వర్షపు నీటితో పాటు కొట్టుకొచ్చిన చెత్త, మట్టి తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తొలగించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. 24 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేయాలని, వచ్చిన పిర్యాదులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా 0877-2256766, 9000822909 నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, మహేష్, తదితరులు ఉన్నారు.

## తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి
## రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మరోసారి వైసీపీ ఎంపీలు గురుమూర్తి, మేడా రఘునాధ రెడ్డి వినతి



తిరుపతి జిల్లాలో రైల్వే సేవల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌తో వైసీపీ లోక్‌సభ ఎంపీ మద్దిల గురుమూర్తి, రాజ్యసభ ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ మెంబర్ మేడా రఘునాధ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అభ్యర్థనలు చేశారు. తిరుపతి ప్రాంత రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయనకి వివరించారు. ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బాలాజీ రైల్వే డివిజన్‌ను తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. దేశంలోనే తిరుపతి అత్యంత రద్దీ ఉన్న పుణ్యక్షేత్రం అని రైల్వే మంత్రికి వివరించారు. కాగా ప్రస్తుతానికి రైల్వే లైన్లు పలు డివిజన్లలో విభజించబడడంతో పరిపాలనా సమస్యలు, పనుల అనుమతుల కోసం జాప్యం, వెరసి సేవల నాణ్యతలో లోపాలు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రైల్వే స్టేషన్ కూడా రూ.300 కోట్లతో అప్‌గ్రేడేషన్ చేస్తుండడంతో బాలాజీ డివిజన్ ఏర్పాటు అవసరాన్ని మరింత బలపరుస్తుందని ఆయనకి స్పష్టం చేశారు. బాలాజీ డివిజన్ ఏర్పాటు అంశంపై ఎంపీ గురుమూర్తి గతంలో రెండు దఫాలు పార్లమెంటులో ప్రస్తావించిన విషయం విదితమే.

# వర్షిత వర్ష ఆత్మహత్య ఘటనపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటో కేసు



హైదరాబాద్ డిసెంబర్ 3 బాచుపల్లి లోని శ్రీ చైతన్య కాలేజ్‌లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వర్షిత వర్ష ఆత్మహత్య ఘటనపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో కమిషన్, విద్యార్థుల సంక్షేమం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ వ్యవస్థ, భద్రతా చర్యలు వంటి అంశాలలో నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు వివిధ స్థాయిలలో అందిన ఫిర్యాదులు మరియు గతంలో కమిషన్ ఛైర్‌పర్సన్ నిర్వహించిన తనిఖీల తరువాత కూడా పరిస్థితులు మెరుగుపడలేదని గమనించింది.ఈ నేపథ్యంలో కమిషన్ , శ్రీ చైతన్య కళాశాలల ఛైర్‌పర్సన్ ని డిసెంబర్ 10 వ తారీఖున వ్యక్తిగతంగా హాజరు కావాల్సినదిగా,నోటీసు జారీ చేయడం జరిగింది. వర్షిత ఘటనకు సంబంధించిన పరిస్థితులు, కాలేజ్ తీసుకున్న చర్యలు, గత తనిఖీల తర్వాత కూడా కొనసాగుతున్న సమస్యలు, కమిషన్ సూచనల అమలు స్థితి మరియు విద్యార్థుల భద్రత?మానసిక సంక్షేమం కోసం ప్రస్తుతం అమలు చేస్తున్న చర్యలపై వివరమైన నివేదికతో హాజరు కావాలని కమిషన్ ఆదేశించింది.

# ప్రధాన మంత్రి స్వనిధి పథకం కింద విరివిగా రుణాలు మంజూరు చేయాలి

### బ్యాంకర్లకు కేటాయించిన రుణాలను లక్ష్యనీ మేరకు మంజూరు చేయాలి: ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి, డిసెంబర్ 03 : బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఓ రాజేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ ఆర్ ఎం పరమేశ్వర్ నాయక్, నాబార్డ్ డిడిఎం సునీల్, ఎల్ డి ఎం రవి కుమార్ లతో కలసి డి సి సి/ డి ఎల్ ఆర్ సి 2 వ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, ఎస్ హెచ్ జి లు రుణాలు మరియు వ్యవసాయ, పాడి రైతులకు రుణాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ప్రైవేట్ బ్యాంకర్లు అందరు విద్యా రుణాలను మంజూరు చేసి పురోగతి సాదించాలన్నారు. విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా క్రాప్ ఇన్సురన్సు పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. క్రాప్ లోన్స్ కు అర్హత కలిగిన లబ్దిదారులకు క్రాప్ ఇన్సురెన్స్ కవర్ అయ్యేలా చూడాలని తెలిపారు. బి.సి., ఎస్.సి, మైనారిటీ కార్పోరేషన్ రుణాలు అందరు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఖఓఇఉఖ, ముద్ర, స్టాండప్ ఇండియా రుణాలను బ్రాంచ్ ల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. బీసీ, మైనార్టీ కార్పొరేషన్ సంబందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా వ్యవసాయ, హార్టి కల్చర్, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రసాద్, దాశరథ రామి రెడ్డి, రవి కుమార్, మెప్మా పిడి ఇఫ్రైన్, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం కార్తీక పౌర్ణమి గరుడ సేవ రద్దు

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4వ తేదీన సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది.ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

## మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె..
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు పై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్ డిసెంబర్ 3 మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేకపోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె అన్నట్టుంది రేవంత్ రెడ్డి గారి తీరు.ఓయూ లా కాలేజీ మెస్ లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోంది.

# మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామాల్లో సర్పంచుల ఏకగ్రీవం





సిద్దిపేట బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామాలలో సర్పంచుల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను ఎర్రవల్లి, నరసన్నపేట గ్రామ సర్పంచులను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎర్రవల్లి సర్పంచ్ గా కవిత రామ్మోహన్ రెడ్డి, నరసన్నపేట గ్రామ సర్పంచ్ గా బాల నర్సయ్య ఎన్నికయ్యారు.

# స్థానిక కల్చర్ కనిపించేలా రైల్వే స్టేషన్ నిర్మాణాలు

ఏలూరు, డిసెంబర్ 3, ఏలూరు రైల్వే స్టేషన్. పూర్తిగా ట్రెడిషనల్ లుక్ లో ఏలూరు కి దగ్గర్లోని ద్వారకా తిరుమల ఆలయ గోపురాన్ని తలపించేలా రైల్వే స్టేషన్ ను నిర్మిస్తున్నారు. "అమృత్ భారత్ స్టేషన్ " స్కీమ్ క్రింద దేశం లోని చాలా రైల్వే స్టేషన్ లను డెవలప్ చేస్తోంది కేంద్రం. ఒకప్పుడు రైల్వే స్టేషన్ అంటే గుర్తు వచ్చే పాడుబడిన భవనాలు, అపరిశుభ్రం గా ఉండే పరిసరాల స్థానం లో కోట్లు ఖర్చు పెట్టి పూర్తిగా న్యూ లుక్ ఇస్తుంది రైల్వే శాఖ. ఇప్పటికే కొన్ని స్టేషన్ లు రెడీ అయ్యాయి. మరికొన్ని స్టేషన్ ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.అయితే ఈ నిర్మాణాల సమయం లో లోకల్ కల్చర్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆమధ్య పూర్తిగా డెవలప్ చేసిన సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ కు దగ్గర్లోని చెంగాలమ్మ గుడి ని తలపించే ఎలివేషన్ ఇచ్చారు. ఇప్పుడు ఏలూరు స్టేషన్ కు ద్వారకా తిరుమల టెంపుల్ లుక్ ఇస్తున్నారు.ద్వారకా తిరుమల (చిన తిరుపతి ) కి వెళ్లాలంటే ఏలూరు స్టేషన్ లోనే దిగాలిఏలూరు కి దగ్గర్లోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న తిరుపతి (ద్వారకా తిరుమల ) కి వెళ్లాలంటే ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ ఆగేది ఏలూరు స్టేషన్ లోనే. 20 కిమీ దూరం లో ఉన్న భీమడోలు స్టేషన్ లో అన్ని రైళ్ళు ఆగవు. అందుకే ద్వారకా తిరుమల వెళ్లే భక్తులకు ఏలూరు స్టేషన్ లో దిగడమే బెస్ట్ అప్షన్ గా ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఏలూరు రైల్వే స్టేషన్ కు ఆ డివోషనల్ టచ్ ఇస్తున్నారు. ఇది పూర్తి అయితే ఏలూరుకు ఒక ఐకానిక్ బిల్డింగ్ గా మారుతుంది అంటున్నారు అక్కడి ప్రజలు.ఈ మధ్యనే ఏలూరు స్టేషన్ లో అమృత్ సంవాద్ పేరిట స్థానికుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంది సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ అధికారుల బృందం. ఆ సందర్భంగా రైళ్లకి కొన్ని అదనపు కోచ్ లను ఏర్పాటు చెయ్యాలని.. స్టేషన్ లో కొన్ని అదనపు సౌకర్యాలు పెంచాలని ప్రయాణికులు కోరారు.

# క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు

అమరావతి, డిసెంబర్ 3, రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలను కేటాయించారు. అందులో రెండు ఎకరాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్(ఎక్యూసిసి) ఏర్పాటు చేయనున్నారు. ఇది జాతీయ సాంకేతిక భవిష్యత్ కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాయపూడి పరిధిలోని సీఆర్‌ఎ ప్రధాన కార్యాలయానికి ఉత్తరభాగంలో సీడ్ యాక్సెస్రోడ్డు అవతల దీనిని నిర్మించనున్నారు. క్వాంటం బిల్డింగ్ నిర్మాణం కోసం ఆసక్తి ఉన్న వారిని టెండర్ల కోసం పిలిచారు. ఈ నెల ఆరోతేదీతో టెండర్ల గడువు ముగియనుంది. ప్రాజెక్టు వ్యాల్యూను స్పష్టంగా పేర్కొనకపోయినా నిర్దేశిత ధరకంటే ఎవరు తక్కువకు టెండర్ వేస్తే వారికి కేటాయించేలా ప్రతిపాదనలు రూపొందించారు.ప్రస్తుతం విట్ యూనివర్శిటీలో క్వాంటం కంప్యూటర్ సెంటర్ తాత్కాలిక భవనాన్ని ఏర్పాటు చేశారు. భవిష్యత్ లో రాయపూడి వద్ద నిర్మించే శాశ్వత భవనంలోకి దీన్ని మార్చనున్నారు. అనంతరం అమరావతిని పూర్తిస్థాయి క్వాంటం సిటీగా మార్చాలనేది ప్రభుత్వ ఆలోచన. భవన నిర్మాణానికి అయ్యే ఖర్చును సీఆర్ డిఎ ఐటీ అండ్ ఈ శాఖ సంయుక్తంగా ఖర్చు చేయనున్నట్లు టెండర్లలో పేర్కొన్నారు. ప్రస్తుత భవనాన్ని ఉ ప్లస్1 అంతస్తుగా 4,201 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్, ఫైర్(ఎంఈపిఎఫ్)తో గ్రీన్ బిల్డింగ్ నిబంధనల ప్రకారం నిర్మించనున్నారు. దీనిలో గ్రౌండ్ ఫ్లోర్ 1,990 చదరపు మీటర్లు, మొదటి ఫ్లోర్ 1,996 చదరపు మీటర్లు, బేస్ మెంట్ 210 చదరపు మీటర్లతో నిర్మించున్నారు. ఇవి కాకుండా హెడ్ రూము 109, డెక్ ఏరియా 130 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు.భవిష్యత్తులో జాతీయస్థాయి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్గా మార్చాలనేనది ప్రతిపాదనగా ఉంది. దీనికోసం ఇటీవల క్వాంటం వర్కుషాపు కూడా నిర్వహించారు. టిసిఎస్, ఐబిఎంతోపాటు దేశంలో పలు ఐటి కంపెనీల ప్రతినిధులనూ దీనికి ఆహ్వానించారు. ఇందులో భాగంగా ఐబిఎం 150 క్యూబిట్ కెపాసిటీతో కంప్యూటర్ ఏర్పాటు వేసేందుకు ముందుకు వచ్చింది. టిసీఎస్ అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ నిర్మాణపరమైన అంశాల్లో భాగస్వామ్యం కానుంది. ఇలా మూడు కంపెనీలతో ఇటీవల ప్రభుత్వం ఒప్పందం. చేసుకోవడంతోపాటు క్వాంటం పాలసీని విడుదల చేసింది. వీటిలో భాగంగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచింది కూటమి ప్రభుత్వం.ఏపీలో క్వాంటం కంప్యూటింగ్ పై అవగాహన పెంచేందుకు 50,000 మందికి శిక్షణ ఇవ్వబోతోంది ప్రభుత్వం. అమెరికా లోని వైజర్, హైదరాబాద్ లోని క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ కలిసి ఈ శిక్షణ ఇవ్వబోతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 8 నుండి ఈ ట్రైనింగ్ ప్రారంభం కానుంది.ఈ ట్రైనింగ్ మూడు పార్టు లుగా ఉంటుంది. ఫేజ్ 1 ట్రైనింగ్ 4 వారాలు ఉంటుంది. ఏపీ విద్యార్థులకు ఫీజ్ 500. మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంజనీరింగ్, కంప్యూటర్ కోర్సులు చదువుతున్న వారు, ఆల్రెడీ చదువు పూర్తి చేసుకున్న వారు, ఆయా సబ్జెక్టు ల్లో ప్రొఫెసర్ లుగా పనిచేస్తున్న వారు ఈ కోర్స్ కోసం అప్లై చేసుకోవచ్చు. వేరే రాష్ట్రాలకు చెందిన విద్యార్థులయితే 1000 రూపాయలు, ఆల్రెడీ టీచర్స్ గా జాబ్ చేస్తున్న వారు 2000 రూపాయలు ఫీజ్ చెల్లించాల్సి ఉంటుంది. ఫేజ్ 1 లో మంచి మార్కులు తెచ్చుకున్న 3000 మందిని ఎంపిక చేసి వారికి రెండో ఫేజ్ లో శిక్షణ ఇస్తారు. ఈ ట్రైనింగ్ మొత్తం ఆన్ లైన్ లోనే ఉంటుంది.

# మామిడికాయ స్థానంలో అరటిపండు...



అనంతపురం, డిసెంబర్ 3, ఏపీలో అరటి రైతుల సమస్యలపై అధికార, విపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఏపీలో కిలో అరటి 50 పైసలు మాత్రమే పలుకుతోందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోమవారం విమర్శలు గుప్పించారు. ఈ విషయంపై ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అయితే వైఎస్ జగన్ ట్వీట్ మీద ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పందించింది. వైఎస్ జగన్ అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధరలు పెరుగుతాయని.. రైతులు అపోహలను నమ్మవద్దని సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడు ఏ విషయం చర్చనీయాంశమవుతుందో చెప్పడం.. చాలా కష్టం. చిన్న అవకాశం దొరికినా అధికార పార్టీని ఇరుకున పెట్టాలని విపక్షం.. విపక్షానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఎదురు దాడి చేయాలని అధికార పక్షం.. ఎప్పటికప్పుడు కొత్త లెక్కలు, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ.. రాజకీయ చదరంగాన్ని రసవత్తరంగా మారుస్తుంటాయి . అయితే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అరటి కాయ లేదా అరటి పండు.. చాలా హాట్ టాపిక్గా మారింది. ఈ విషయం మీద విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికార కూటమి వాగ్బాణాలు, విమర్శలు, ప్రతివిమర్శలు సంధించుకుంటున్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సొంత జిల్లాలో పర్యటించారు. పులివెందుల వెళ్లిన వైఎస్ జగన్ అక్కడ అరటి తోటలను పరిశీలించారు. అరటి ధర పతనం గురించి రైతులతో చర్చించారు. తమ హయాంలో అరటికి మంచి గిట్టుబాటు ధర ఉండేదన్న వైఎస్ జగన్.. కూటమి పాలనలో అరటికే కాదు.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో డిమాండ్ లేకపోతే ఇతర రాష్ట్రాలకు రైళ్లల్లో రవాణా చేయించిన ఘనత తమ పార్టీ సొంతమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటి సీఎం చంద్రబాబు అరటి రైతులను అసలు పట్టించుకోవడమే లేదని మండిపడ్డారు.ఇక సోమవారం రోజున అరటి రైతుల సమస్యపై ఓ ట్వీట్ చేశారు వైఎస్ జగన్..భారతదేశ ప్రజలరా.. ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ వైపు చూడండి.. ఇక్కడ ఒక కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలు మాత్రమే! ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతులు పడుతున్న కష్టాలు ఇవి. అగ్గిపెట్టెకన్నా, బిస్కెట్ కన్నా చవకగా ఇక్కడ అరటి పండ్లు దొరుకుతున్నాయి. అరటి మాత్రమే కాదు ఉల్లి నుంచి టమోటాల వరకూ.. ఇలా ఏ పంటకూ ఏపీలో గిట్టుబాటు ధర లేదంటూ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రైతులు కష్టాలలో ఉంటే ఉచిత పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు. పెట్టుబడి సాయం వంటివేవీ లేవని విమర్శించారు. తమ పాలనలో టన్ను అరటి రూ.25000 ఉండేదన్న జగన్.. ఇప్పుడా పరిస్థితి లేదంటూ విమర్శలు చేశారు.అయితే ఏపీలో కిలో అరటి పండ్లు కేవలం 50 పైసలు మాత్రమేనంటూ వైఎస్ జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించింది. కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకు మాత్రమే అంటూ వైఎస్ జగన్ చెప్పడం పూర్తిగా సత్యదూరమని ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం తెలిపింది. అక్టోబర్ నెలలో ఈ సీజన్ ప్రారంభం కాగానే అరటి టన్ను రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకూ అమ్ముడైందని.. నవంబరు నెల మొదటి వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు రూ.7 వేలు, బీ గ్రేడ్ రూ.4 వేలు, సీ గ్రేడ్ రూ.3వేలకు అమ్ముడైనట్లు తెలిపింది. నవంబర్ నెల నాలుగో వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు టన్ను రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెరిగాయని.. బీ గ్రేడు రూ.6 వేల నుంచి రూ 8 వేలకు, సీ గ్రేడు రూ. 4 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముడైనట్లు తెలిపింది.అనంతపురం, సత్యసాయి , కడప, నంద్యాల జిల్లాల్లో 34,000 హెక్టార్లలో అరటి పంట సాగవుతోందని తెలిపింది. కడప, అనంతపురం జిల్లాల నుంచి 700 మెట్రిక్ టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి తరలించి.. అక్కడ విక్రయించినట్లు తెలిపింది. గత వారం రోజులుగా అరటి మెట్రిక్ టన్నుకు రూ 2 వేల నుంచి రూ.4 వేలు పెరిగిందని.. అరటి రైతులకు రవాణా రాయితీ ఇవ్వాల్సిందిగా భారతీయ రైల్వేను కూడా కోరామని వెల్లడించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధర మరింత పెరిగే అవకాశం ఉందన్న ఏపీ ప్రభుత్వం.. రైతులను నిరాశకు గురిచేసేలా ప్రకటనలు చేయడం సరికాదని సూచించింది.

# ఏపీలో బుల్లెట్ రైళ్లు..

## కర్నూలులో శంకుస్థాపన అడుగులు

కర్నూలు, డిసెంబర్ 3, దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లకు ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌కు సంబంధించి ఏపీలో ఉన్న 263 కిలోమీటర్ల మార్గంలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరించే పనులు ప్రారంభమైనట్లు సమాచారం.

ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే గంటకు 320 కిలోమీటర్ల వేగంతో కర్నూలు నుంచి బెంగళూరుకు కేవలం గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.దేశంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టి మార్పులకు శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా ప్రపంచంతో పోటీ పడేలా బుల్లెట్ రైళ్లు తీసుకొస్తోంది. ఇప్పటికే ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్ మరింత విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లను ప్రకటించింది. ఈ రెండు బుల్లెట్ రైలు ప్రాజెక్టులకు దాదాపు రూ. 5.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ క్రమంలో హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి.హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్ మొత్తం పొడవు 605 కిలోమీటర్లు. ఇందులో 263 కిలోమీటర్ల మార్గం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా ఈ మార్గం ఉంది. ఈ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి.

బుల్లెట్ రైళ్లు పరుగెత్తడానికి అనువైన ట్రాక్ నిర్మాణం కోసం.. ఏపీలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే పూర్తయ్యాక తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. బుల్లెట్ రైలు గరిష్ఠ వేగం గంటకు 350 కిలోమీటర్లు. భద్రతా కారణాల రీత్యా 320 కిలోమీటర్ల వేగంతోనే నడుపుతారు. ఈ వేగం తట్టుకునేలా అనువైన ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.నిర్దేశించిన వేగంతో బుల్లెట్ రైలు దూసుకెళ్లాలంటే.. ట్రాక్ పటిష్ఠంగా ఉండాలి. అందుకోసం సాయిల్ టెస్టింగ్ (మట్టి పరీక్షలు) చేస్తారు. ట్రాక్ నిర్మించే ప్రదేశంలో జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు చేస్తారు. డ్రిల్లింగ్ చేసి మట్టి, బండరాళ్ల నమూనాలు సేకరిస్తారు.

అనంతరం ఆ మట్టి ఏ రకానికి చెందింది, అందులో తేమ ఎంత మేర ఉంది, స్వెల్ ప్రెషర్ ఎంత ఉందని విశ్లేషిస్తారు. బుల్లెట్ రైలు ట్రాక్ నిర్మాణంలో మట్టి పరీక్షల వివరాలు కీలకం. ఏయే ప్రాంతాల్లో ఎలివేటెడ్ మార్గాలు, సొరంగాలు, నిర్మించాలో దీన్ని బట్టే నిర్ణయిస్తారు. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే.. ఉమ్మడి కర్నూలు వాసులు బెంగళూరుకు మరింత వేగంగా వెళ్లొచ్చు. కర్నూలు- బెంగళూరు మధ్య దూరం 427 కిలోమీటర్లు ఉంది. ప్రస్తుతం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లాలంటే.. 5.30 గంటల సమయం పడుతోంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కర్నూలు నుంచి బెంగళూరు కంటోన్మెంట్ స్టేషన్‌కు.. గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.

# కొడాలి నానిపై ఉపేక్ష ఎందుకు



విజయవాడ, డిసెంబర్ 3, వైసీపీ హయాంలో కొడాలి నాని వాయిస్ బలంగా వినిపించేది. అయితే అదేదో ఆయన నిర్వర్తించిన శాఖకు సంబంధించినది కాదు. ఈ రాష్ట్ర సమస్యలపై అంతకంటే కాదు. నందమూరి కుటుంబం పేరు చెప్పుకుంటూ నారా కుటుంబాన్ని టార్గెట్ చేయడం నానికి అలవాటైన విద్యగా మారిపోయింది. నాడు టిడిపి ప్రజా సమస్యలపై పోరాటం ప్రారంభిస్తే.. కొడాలి నాని మాత్రం నందమూరి కుటుంబానికి నారా కుటుంబం అన్యాయం చేసిందని.. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని చెబుతూ చివరకు.. జూనియర్ ఎన్టీఆర్కు అన్యాయం చేశారని ముగించేవారు కొడాలి నాని. అటువంటి కొడాలి నాని పై సగటు టిడిపి అభిమాని ఆగ్రహంగా ఉండేవారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కొడాలి నాని అరెస్టు ఉంటుందని భావించారు. కానీ అటువంటిదేమీ జరగలేదు. చంద్రబాబు కుటుంబమే టార్గెట్.. కొడాలి నాని నోటికి చంద్రబాబు కుటుంబమంతా బలి అయ్యేది. వాడు వీడు అంటూ చంద్రబాబు పై ప్రయోగించే భాష చెవులకు ఇబ్బందిగా ఉండేది. లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడేవారు. హద్దులు దాటి మాట్లాడేవారు. సగటు టిడిపి అభిమాని అయితే కొడాలి నాని పై ప్రతీకార వాంఛతో రగిలిపోయేవారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మానవత్వం మరిచి చేసిన వ్యాఖ్యలను విన్నవారి రక్తం మరిగిపోయేది. అంతలా ఆ కుటుంబాన్ని టార్గెట్ చేసిన కొడాలి నాని తప్పకుండా మూల్యం చెల్లించుకోవాలని సగటు టిడిపి అభిమాని బలంగా కోరుకునేవారు. జగన్ కళ్ళలో ఆనందం కోసం కొడాలి నాని ఆ వ్యాఖ్యలు చేసేవారు. అయితే ఆనందం మాట పక్కన ఉంచితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యానికి, ఫలితాలకు కూడా కొడాలి నాని వంటి వారు ప్రధాన కారణం. గుడివాడ కొడాలి నాని అడ్డా.. దమ్ముంటే రండిరా అంటూ జగన్ ప్రోత్సాహంతో రెచ్చిపోయేవారు కొడాలి నాని. విపరీతమైన విజయగర్వంతో, అహంకారపూరిత మాటలతో ఐదేళ్లపాటు టిడిపి శ్రేణులను చుక్కలు చూపించారు. పద్ధతి లేని మాటలతో, బూతు వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డిని ఆకట్టుకున్నారు. టిడిపి శ్రేణులకు వ్యతిరేకంగా మారిపోయారు. 18 నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి శ్రేణులు నాని అరెస్టును కోరుకున్నాయి కానీ అది జరగలేదు. వంశీని అరెస్టు చేసి.. వల్లభనేని వంశీ మోహన్ కు మించి కొడాలి నాని మాట్లాడేవారు. అయితే వంశీ మోహన్ ను అరెస్టు చేసి ఉంచినప్పుడు ఆయనపై సానుభూతి లభించలేదు. ఎందుకంటే ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకున్నారు కూడా. అయితే ఇప్పటికీ కొడాలి నాని మాటలు విని.. చేతలు చూసిన టిడిపి శ్రేణులు కొడాలి నాని అరెస్టు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నాయి. ఆయన విషయంలో ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు అని అనుమానం ఒకటి కలుగుతోంది. అయితే గుడివాడ జంక్షన్ లో కొట్టుకొని తీసుకెళ్తాం అంటూ రెడ్ బుక్కును గుర్తుపెట్టుకొని మాట్లాడారు లోకేష్. కానీ అటువంటిదేమీ కనిపించకపోవడంతో కొడాలి నాని క్షమించేసారని నాయకత్వం పై టిడిపి శ్రేణులు అనుమానిస్తున్నాయి.

# నెల్లూరులో లేడీ డాన్ లు

నెల్లూరు, డిసెంబర్ 3, నెల్లూరు అంటే చాలా ప్రశాంతతకు మారు పేరు. చెన్నైకి సమీపంలో ఉండటంతో ఎక్కువ సంబంధాలు తమిళనాడుతోనే ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ బంగారు వ్యాపారానికి పుట్టినిల్లు అని చెప్పాలి. అయితే గత రెండేళ్ల నుంచి నెల్లూరు హత్యలకు నిలయంగా మారింది. పెన్నా నదీతీరంలో ఉన్న సింహపురి వరి ధాన్యానికి ఫేమస్. అలాగే సినిమాలకు కూడా ప్రసిద్ధి. అలాంటి నెల్లూరు నేడు నేరాలకు నిలయంగా మారింది. నార్కొటిక్స్ హబ్‌గా నెల్లూరు మారింది. హత్యలు, దోపిడిలు, గంజాయి సంస్కృతి ఇటీవల కాలంలో మరింత పెరిగింది. అసలు రౌడీషీటర్లు, లేడీ డాన్లు ఇంత మంది నెల్లూరులో ఉన్నారా? అన్న నిజం సింహపురి వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.కొందరు రౌడీషీటర్లు జైళ్ల నుంచే గంజాయి, రౌడీయిజం ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఒడిషా నుంచి షిప్‌లో ఏపీకి గంజాయి సరఫరా అవుతుంది. అక్కడి నుంచి బైక్స్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులో రవాణా సాగుతుంది. మూడు అంచెల్లో గంజాయి సరఫరా జరుగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక్క నెల్లూరులోనే 30 మంది సప్లయర్స్ ఉన్నారని పోలీసులు గుర్?ంచారు. 300 మంది డెలివరీ బాయ్స్ నెట్‌వర్క్ తో యథేచ్ఛగా నెల్లూరులో గంజాయి విక్రయాలు జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీపీఎం నేత పెంచలయ్య హత్యకు 300 రూపాయల గంజాయి ప్యాకెట్ కారణం అని అంటున్నారు. పీకలు కోసే సంప్రదాయానికి కూడా నెల్లూరు రౌడీషీటర్లు తెగిస్తున్నారు.ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో కూడా నెల్లూరు క్రిమినల్స్ సుపారీ తీసుకుని మరీ చేశారని పోలీసులే చెబుతున్నారు. నెల్లూరు ఒకప్పుడు నిజాయితీ, నమ్మకం, ప్రేమకు పేరుపొందిన నగరం. అయితే ఈరోజు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డ్రగ్స్, రౌడీయిజం నెల్లూరులో జైలు నుంచే నడుస్తున్నాయి. నెల్లూరు నేరగాళ్లకు నిలయంగా మారింది. లేడీ డాన్ లు అరుణ, అరవ కామాక్షిలు నెల్లూరు నగరాన్ని శాసిస్తున్నారు. అసలు నెల్లూరులో ఇంత మంది రౌడీషీటర్లున్నా లేడీ డాన్ లు మాత్రం చక్రం తిప్పుతున్నారంటే నెల్లూరు వాసులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మాఫియా సామ్రాజ్యానికి రాణులుగా చెలామణి అవుతున్నారు. పోలీసులు ఇప్పటికైనా నెల్లూరు మాఫియా గ్యాంగ్ పై ఉక్కుపాదం మోపి మునుపటి నెల్లూరులా మార్చాలని నగర వాసులు కోరుకుంటున్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్టే శ్రీరామరక్ష ...

తుగ్గలి: ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్టే శ్రీరామరక్ష అని రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ తెలియజేశారు.కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తమ సిబ్బందితో కలిసి బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని నోవి స్కూల్ సమీపంలో హెల్మెట్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులతో సిఐ పులిశేఖర్ మాట్లాడుతూ దూర ప్రాంతమైనా,దగ్గరి ప్రాంతమైనా మోటార్స్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,అది మీ ప్రాణ రక్షణకే కాకుండా మీ కుటుంబ రక్షణగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కొన్ని సందర్భాల్లో మన తప్పు లేకపోయినా ఎదుటి వ్యక్తుల నిర్లక్ష్యం, అతివేగము వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని,అలాంటి సందర్భంలో కూడా హెల్మెట్ మన ప్రాణ రక్షణకు ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు.కొత్త చట్టాల ప్రకారము హెల్మెట్ ధరించని వారికి అధిక జరిమానాలు విధించబడతాయని, కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ హెల్మెట్ ను ధరించి నలుగురికి ఆదర్శంగా నిలవాలని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది,ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ప్రమాదం.. మంటల్లో పూర్తిగా దగ్ధమైన కారు

### కారులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితం

కడ్తాల్ డిసెంబర్ 3 రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారులో ఇవాళ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మక్తమాదారం గేటు వద్దకు రాగానే ఆ ప్రమాదం జరిగింది. సడెన్‌గా మంటలు వ్యాపించడంతో ఆ కారులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. తలకొండపల్లి మండలంలోని వెంటాపూర్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో కారు అగ్నిప్రమాదానికి గురైంది. అయితే దాంట్లో ఉన్న ప్రయాణికులు అప్రమత్తం కావడంతో.. పెను ప్రమాదం తప్పింది.

# సీఎం లోకేష్... టాక్ ఆఫ్ హస్తిన



న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఢిల్లీ స్థాయిలో పట్టు సంపాదించారు. ఏపీకి భవిష్యత్ నేతగా ఇప్పటికే హస్తినలో ముద్రపడిపోయారు. అనేక మంది కేంద్ర మంత్రులు సయితం లోకేశ్ త్వరలోనే కీలకమైన పదవి చేపట్టనున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. కేవలం రెండేళ్లలోనే లోకేశ్ ఈ రేంజ్ లో దూసుకుపోయారు. తండ్రి చంద్రబాబు రాజకీయ వారసత్వంతో పాటు తండ్రి ఎన్టీఆర్ లెగసీని కూడా ఒడిసిపట్టుకుని తాను నాయకుడుగా ఎదిగేందుకు ఉపయోగించుకున్నారు. ఇప్పటికే హస్తినలో లోకేశ్ గురించి పెద్ద స్థాయిలో చర్చ జరుగుతుంది. చంద్రబాబు నాయుడు ఇప్పటికే నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టడంతో లోకేశ్ పగ్గాలు చేపట్టడం ఎంతో దూరం లేదని అనుకుంటున్నారు. నేడు కూడా ఢిల్లీలో ఆయన పర్యటిస్తున్నారు.కానీ చంద్రబాబు నాయుడు వయసు మీదపడినా ఆరోగ్యంగా ఫిట్ గా ఉన్నారు. ఆయన ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తరహాలో ఎక్కువ కాలం రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండాలని భావిస్తున్నారు. కానీ దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలని భావించిన చంద్రబాబు నిన్న మొన్నటి వరకూ పార్టీ కార్యక్రమాలతో పాటు అన్ని విషయాలను లోకేశ్ కు అప్పగించిన చంద్రబాబు పాలనపరమైన విషయాల్లోనూ లోకేశ్ ను చురుగ్గా పాల్గొనేలా చేస్తున్నారు. మంత్రిగా ఉన్న లోకేశ్ ను తన వెంట తిప్పుకుంటున్నారు. పుట్టపర్తికి ప్రధాని వచ్చినా, రాష్ట్రపతి వచ్చినా, ఉప రాష్ట్రపతి వచ్చినా చంద్రబాబుతో పాటు లోకేశ్ కూడా హాజరవ్వడాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ ధోరణితోనే చూస్తున్నారు.నారా లోకేశ్ కూడా ఏ స్థాయిలో తొందరపడటం లేదు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ తర్వాత తాను అంటూ బయటకు కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. మరొకవైపు రాష్ట్రంలో ఇప్పటికే పట్టు పెంచుకున్న నారా లోకేశ్ ఢిల్లీ స్థాయిలో పరిచయాలు, పట్టు పెంచుకునే కార్యక్రమంలో భాగంగా వరసగా హస్తిన చుట్టూ తిరుగుతున్నారు. ఇక విదేశాల్లో కూడా ఆయన పర్యటిస్తూ నాటి చంద్రబాబు తరహాలోనే పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది.

ఇప్పటికిప్పుడు లోకేశ్ ను అత్యున్నత పదవిలో చూడకపోయినా ఆయన ట్రైనింగ్ పూర్తయి సిద్ధంగా ఉన్నారని, ఏ సమయంలోనైనా కీలక పదవి చేపట్టే అవకాశముందని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. అందుకే లోకేశ్ వద్దకు నాయకులు క్యూ కడుతున్నారు. గత ఎన్నికలకు ముందు నుంచే ఈ రకమైన అభిప్రాయం వినిపించినా రెండేళ్లకు అది రెట్టింపయిందని అంటున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు(వేశాలపల్లి, పెద్దకుంటపల్లి)లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

# జనసేనలోకి హేమ



హైదరాబాద్, డిసెంబర్ 3, సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు రాజకీయాల్లో రాణించారు. అయితే అందులో సక్సెస్ అయిన వారు కొంతమందే. ఆర్కే రోజా రాజకీయాల్లోకి వచ్చి మంత్రి స్థాయికి ఎదిగారు. ఆపై పవన్ కళ్యాణ్ సైతం ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయ్యారు. మెగా బ్రదర్ నాగబాబు సైతం ఎమ్మెల్సీ అయ్యారు. వైసీపీ హయాంలో పోసాని కృష్ణ మురళి, అలీ, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ తదితరులు నామినేటెడ్ పదవులు అనుభవించారు. అయితే చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన వ్యక్తులు వివాదాస్పద ముద్రను చాటుకున్నారు. అయితే కొంతమంది ఇలా వచ్చి అలా మళ్లీ సినీ పరిశ్రమలోకి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్, నటిగా గుర్తింపు తెచ్చుకున్న హేమ రాజకీయాల్లోకి వస్తారని తెలుస్తోంది. ఇటీవల తన మనసులో ఉన్న మాటను కూడా ఆమె బయటపెట్టారు. డ్రగ్స్ కేసులో ఇరుక్కుని.. కామెడీ పరంగా కూడా చాలామంది మహిళ నటీమణులు రాణించారు. అందులో హేమ కూడా ఒకరు. గత కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నారు. జైలుకు కూడా వెళ్లారు. ఇటీవల ఆమెకు క్లీన్ చీట్ లభించింది. అయితే ఇప్పుడు ఆమె మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించేందుకుగాను పవన్ కళ్యాణ్ ను కలుస్తానని చెబుతున్నారు. పనిలో పనిగా తన రాజకీయ ఆసక్తి, తన అభిలాషను సైతం పవన్ కళ్యాణ్ కు వివరిస్తానంటున్నారు. త్వరలో జనసేనలో చేరుతానని కూడా హింట్ ఇస్తున్నారు. అయితే ఆమెను జనసేనలోకి తీసుకుంటారా? లేదా? అన్నది చూడాలి. నటిగా గుర్తింపు.. గోదావరి ప్రాంతాలకు చెందిన హేమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కామెడీ టైమింగ్ ఉన్న నాటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2014 ఎన్నికల్లోనే ఆమె రాజకీయాల్లోకి వచ్చారు. సమైక్యాంధ్ర ఉద్యమ పార్టీ నుంచి పోటీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో గోదావరి జిల్లాలో ఓ నియోజకవర్గంలో నుంచి పోటీ చేసిన హేమ నాలుగువేల వరకు ఓట్లు సొంతం చేసుకున్నారు. అయితే తర్వాత ఆమెకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సైతం ఆఫర్లు వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఆమె మాత్రం జనసేనలో చేరుతారని ప్రచారం అన్నది సాగుతోంది. తనకు టీటీడీ బోర్డు మెంబర్ గా ఆసక్తి ఉందని ముందుగానే ప్రకటించుకున్నారట హేమ. చూడాలి ఆమె జనసేనలో చేరుతారా? లేదా? అన్నది.

# విజయసాయికి చెక్ పెట్టిన టీడీపీ



విజయవాడ, డిసెంబర్ 2, మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బీజేపీలో చేరాలని చేసిన ప్రయత్నాన్ని కొందరు అడ్డుకున్నారు. అయితే ఆయన ఎప్పుడో బీజేపీలో చేరాల్సింది. అయితే ఒక రకంగా వైసీపీ ఆడిన నాటకంలో ఇది వికటించిందంటున్నారు. విజయసాయిరెడ్డి నేరుగా వైసీపీ నుంచి వచ్చి బీజేపీలో చేర్చుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే చంద్రబాబు నాయుడు అవసరం బీజేపీకి ఉంది. కేంద్ర ప్రభుత్వంలో చంద్రబాబు అవసరం బీజేపీకి లేకపోతే 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు చేరిన తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా బీజేపీలో చేరే వారు. కానీ సాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుంటే టీడీపీ అంగీకరించదు. అందుకే బీజేపీలో ఆయన చేరికకు రెడ్ సిగ్నల్ పడిందంటున్నారు.బీజేపీలో చేరడానికే విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. అందుకే జగన్ కు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడకపోయాని ఆయన చుట్టూ ఉన్న కోటరీపైన మాత్రమే విమర్శలు చేశారు. జగన్ ను మంచి నేతగానే ఇప్పటికీ మాట్లాడుతున్నారు. రెండు సార్లు రాజ్యసభ పదవి ఇచ్చిన జగన్ కు, అదే సమయంలో జగన్ ఆస్తుల చిట్టా అంతా తెలిసిన విజయసాయిరెడ్డి బంధాన్ని ఎవరూ అంత తేలిగ్గా తుంచలేరు. సాయిరెడ్డి వైసీపీ నుంచినేరుగా బయటకు వచ్చి బీజేపీలో చేరితే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి, ఆ పార్టీకి, రాజ్యసభకు రాజీనామా చేసిపడేశారు సాయిరెడ్డి. అయితే టీడీపీ మాత్రం సాయిరెడ్డిని జగన్ కోవర్టుగానే భావిస్తుంది. అందుకే బీజేపీలో సాయిరెడ్డి చేరికను అడ్డుకుందంటున్నారు.విజయసాయిరెడ్డి తనకు పవన్ కల్యాణ్ తో సత్సంబంధాలున్నాయంటున్నారు. చంద్రబాబు తో తనకు విభేదాలు లేవని చెబుతున్నారు. కానీ విజయసాయిరెడ్డిని ఎవరూ నమ్మడం లేదు.పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధపడటం లేదు. సాయిరెడ్డి, జగన్ కు మాత్రమే కాదు వైఎస్ కుటుంబంతో ఆయనకు కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంబంధాలు వేరు చేయలేనివి. ఆడిటర్ గా వైఎస్ కుటుంబానికి చెందిన ఆస్తులను పరిరక్షించేందుకు ఆయన కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే సాయిరెడ్డి టీటీడీ మెంబర్ అయ్యారు. అందుకే జగన్ కోవర్టుగానే విజయసాయిరెడ్డిని చూస్తున్నారు. సాయిరెడ్డిని ఏ రాజకీయ పార్టీ నమ్మక పోవడంతో తిరిగి జగన్ వద్దకు చేరడానికి సిద్ధమవుతున్నారన్న ప్రచారం కూడా జరుగుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే...

ముంబై, డిసెంబర్ 3, (న్యూస్ పల్స్) ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా ? యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది.

ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది.

ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది.

ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది..

పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

## మారని పాకిస్తాన్ వక్రబుద్ధి
## వరద బాధితులకు ఎక్స్‌పైర్ ఫుడ్

లాహోర్, డిసెంబర్ 3, పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది.దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషదాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## బొందిమడుగుల గ్రామంలో
## నూతన సిపిఐ కార్యాలయం ప్రారంభం

తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలో బుధవారం రోజున నూతన సిపిఐ కార్యాలయాన్ని సిపిఐ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ నబి రసూల్,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ సుల్తాన్,జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ రోల్లపాడు వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై సిపిఐ నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు.సిపిఎం కార్యాలయం ప్రారంభోత్సవానికి గుర్తుగా మారేళ్ల కామ్రేడ్స్ మంకె నరేంద్ర,సున్నపు శ్రీరాముల,చదువుల కాశీనాథ్ లు అమరజీవి కామ్రేడ్ చదువుల రామయ్య చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సిపిఐ సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లి,ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారు తెలియజేశారు. ఎంతోమంది సిపిఐ నాయకుల పోరాటయోధులను స్ఫూర్తిగా తీసుకొని సిపిఐ పార్టీను బలపరిచాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి బొందిమడుగుల కామ్రేడ్స్ తో పాటు మారెళ్ళ,పెండేకల్లు,రాంపల్లి రామకొండ గ్రామాల నుంచి కార్యకర్తలు హాజరై దిగ్విజయంగా సిపిఐ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత చారి

వనపర్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు.శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డిరి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ దీక్షను భగ్నం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి అనాటి ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ కె.సి.ఆర్ కి మద్దతుగా ఆత్మార్పణ చేసుకున్నమొట్ట మొదటి తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత చారి అని కొనియాడారు. శ్రీకాంత చారి మరణంతో తెలంగాణ ఉద్యమం కె.సి.ఆర్ నాయకత్వములో విద్యార్థి లోకం ఉవేత్తున ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణలో శ్రీకాంత చారి పేరు ఉంటుందని నిరంజన్ రెడ్డి గారు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం,న్యాయవాదులు వెంకట్ రామ్ రెడ్డి, అనంత రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ఆవుల. రమేష్ ,నాగన్న యాదవ్,కంచ.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్, ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్,మంద.రాము,చిట్యాల.రాము,హరీఫ్ పాషా, ఎ. కే.పాషా, అనపటి.రాము, మునికుమార్,ముద్దుసార్,వెంకటేశ్వరమ్మ,అరుణ, భగవంత్ గౌడ్,వెంకటేష్ సాగర్,తదితరులు ఉన్నారు.

# ఆర్ధరాత్రి టిప్పర్ బీభత్సం



హైదరాబాద్ మలక్పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని ముసరాంబాగ్ క్రాస్ రోడ్డు (౦ఎ టవర్ వద్ద) మంగళవారం ఆర్ధ రాత్రి భయానక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిగ్నల్ పడడంతో ఆగి ఉన్న లారిని, అస్మాన్ఘడ్ గడ్డ పై నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ అదుపుతప్పి డివైడర్ ను దాటి ఢీకొంది. టిప్పర్ డ్రైవర్ వాహనం వదిలి పరారైనట్లుగా సమాచారం. ఈ ఘటనలో టిప్పర్...లారీ, మధిర వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఒక కార్ ను ఢీ కొనడం తో నాలుగు వాహనాలు ధ్వంసం కావడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు. అదృష్టవశాత్తూ రాత్రి సమయం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సమయంలో హైదరాబాద్ నుండి వివిధ రాష్ట్రాలకు ప్రభుత్వ, ప్రైవేట్ టూరిస్ట్ బస్సులు బయలుదేరుతుండడంతో, ప్రమాద స్థలంలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు క్షణాల్లో అక్కడికి చేరుకుని ట్రాఫిక్కు పునరుద్ధరించారు. టిప్పర్ బ్రేక్ ఫెయిల్ అయ్యాయా? లేక డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా? అనే కోణాల్లో మలక్పేట్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

# మాటలు వక్రీకరించొద్దు..
# టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్

హైదరాబాద్, డిసెంబర్ 3,పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి.

ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా ఃఖీూ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్ మీడియా ద్వారా జనసేన పార్టీ నుండి ఒక ప్రకటన విడుదలైంది. అందులో 'రాజోలు నియోజగవర్గం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా రైతులతో ముచ్చటిస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మంచి సఖ్యత ఉన్న ఈ సమయం లో వాస్తవ మాటలను వక్రీకరించి విబేధాలు సృష్టించకండి' అంటూ ఆ లేఖ లో చెప్పుకొచ్చాడు.

కళ్యాణ్ అభిమానులు కూడా అసలు తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడాడో వీడియో ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ లోని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను, తెలంగాణ ప్రజల గురించి మాట్లాడినట్టుగా వక్రీకరించి చూపించారని, ఇలాంటి నీచమైన రాజకీయాలు ఇకనైనా మానుకోండి అని, తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా జనాల దృష్టిని మరలించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడుతున్నారు పవన్ ఫ్యాన్స్. మాటలను వక్రీకరించవద్దు

# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ కు కేంద్రం నిధులు

వరంగల్, డిసెంబర్ 2, వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగా.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం నిధులను వేగవంతం చేస్తోంది. ఇప్పటికే రూ.30 కోట్లు రాష్ట్రానికి అందజేయగా.. త్వరలో మరో రూ.30 కోట్లు ఇస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రూ.1,700 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్న ఈ పార్కులో.. ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1,100 కోట్లు పెట్టుబడి పెట్టి 12 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఈ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న వరంగల్ జిల్లా రూపురేఖలను మార్చే శుభవార్త ఇది. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఒకటైన ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులు వేగవంతం కావడంపై ఓరుగల్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ పీఎం-మిత్ర పథకం కింద ఎంపికైన దేశంలోని 7 మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఒకటి. ఈ ప్రాజెక్టు పురోగతిపై కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం రూ. 200 కోట్ల వ్యయంతో ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తొలి విడతగా రూ. 30 కోట్లు అందజేయగా.. త్వరలోనే మరో రూ. 30 కోట్లు కేటాయిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలం శాయంపేట, సంగెం మండలం చింతపల్లి గ్రామాలలో సుమారు 2 వేల నుండి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.భూసేకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పార్కు ద్వారా మొత్తం రూ. 1,700 కోట్ల పెట్టుబడులు వస్తాయని.. తద్వారా 12,500 మందికి పైగా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు ఉపాధి లభిస్తుందని అంచనా. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో విజయం సాధించింది.

ఎవర్ టాప్ టెక్స్ అనే దక్షిణ కొరియా కంపెనీ ఈ పార్కులో ఏకంగా రూ. 1,100 కోట్ల మేర భారీ పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది.ఈ పెట్టుబడితో 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాజెక్టు కావడంతో... దీని నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ పర్యవేక్షిస్తుంది. ఈ పార్కులో పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి అన్ని రకాల అత్యాధునిక మౌలిక వసతులను (రోడ్లు, విద్యుత్, నీరు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు) కల్పిస్తున్నారు.యంగ్ వన్ కార్పొరేషన్ కంపెనీ ఇప్పటికే ఈ పార్కులో తన వాణిజ్య ఉత్పత్తిని (2025 అక్టోబర్ నుండి) ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వరంగల్ ఆర్థిక దశను పూర్తిగా మార్చనుంది.

# నా బార్డ్ నిధులతో గోదాములు

హైదరాబాద్, డిసెంబర్ 3, తెలంగాణలో మూడేళ్లలో ధాన్యం ఉత్పత్తి మూడు రెట్లు పెరిగినప్పటికీ వాటిని నిల్వ చేసేందుకు అవసరమైన మేరకు గోదాములు లేవు. దీంతో కొత్తగా 26 గోదాములను నిర్మించేందుకు రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు చేస్తోంది.వీటిలో 12 గోడౌన్లను ప్రభుత్వ నిధులతో, మరో 14 గోదాములను నాబార్డు నిధులతో నిర్మిస్తుంది. వీటి కోసం రూ.295.68 కోట్లు ఖర్చుచేస్తుంది. 2.91 లక్షల టన్నుల స్టోరేజీతో గోదాముల నిర్మాణం జరగనుంది. వేర్ హౌజింగ్ శాఖ ఆధ్వర్యంలో 12 గోదాములను, 1.51 లక్షల టన్నుల స్టోరేజీ సామర్థ్యంతో నిర్మిస్తారు. నాబార్డు సహకారంతో 14 గోదాములను రూ.140 కోట్ల రుణాలతో 1.40 లక్షల టన్నుల సామర్థ్యంతో ఉండేలా గోడౌన్ల నిర్మాణం చేపట్టారు.పర్యావరణ అనుకూల పంథాలో వీటి నిర్మాణం ఉంటుంది. అందులోని పంటలకు ఎలుకలు, చీడపీడల బెడద లేకుండా చేసేందుకు గాలి వెలుతురు ఉండేలా స్టోరేజ్ వృథాను నివారించేలా నిర్మిస్తారు.కాగా, 2024-25 ఏడాది తెలంగాణలో 190 లక్షల టన్నుల ధాన్యంతో పాటు 30 లక్షల టన్నుల మక్కల దిగుబడి వచ్చింది. అలాగే, 28 లక్షల టన్నుల పత్తితో పాటు 20 లక్షల టన్నుల ఇతర పంటల దిగుబడి వచ్చింది. వాటిని నిల్వచేసుకోవడానికి గోదాములు సరిపోవడం లేదు.రైతులు ప్రతి ఏడాది పంటలను నిల్వచేసుకోవడానికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. గోదాములు అవసరాల మేరకు లేకపోవడంతో పంట తేమ పెరగడం, తడిసిపోవడం, ఎలుకలు, పురుగులు పడుతున్నాయి.ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో తెలంగాణ వ్యాప్తంగా 24.59 లక్షల టన్నుల సామర్థ్యమున్న 253 గిడ్డంగులు ఉన్నాయి. అయితే, అవి సంప్రదాయ నమూనాలో ఉండడంతో, వాటి నిర్వహణలో ఇబ్బందులు వస్తున్నాయి.

### ఆటోలో రెండు మృతదేహాలు

హైదరాబాద్ చాంద్రాయణగుట్టలో రెండు మృతదేహాలు కలకలం రేపాయి. ఒక ఆటోలో ఇద్దరు యువకుల మృతదేహాలు కనిపించాయి. మృతులు జహంగీర్, ఇర్ఫాన్గా గుర్తించారు. ఇద్దరు యువకుల మృతిపై పోలీసుల విచారణ ప్రారంభించారు. స్టెరాయిడ్స్ ఓవర్ డోస్ తీసుకోవడంతోనే మృతి చెందారని అనుమానాలు వస్తున్నాయి....

# మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నల్గోండ, డిసెంబర్ 2, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం షాపుల నిర్వహణపై తనదైన శైలిలో కొన్ని షరతులు విధించిన సంగతి తెలిసిందే. ఊరి చివరనే మద్యం షాపులు, మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే అమ్మకాలు, పర్మిట్ రూములకు సాయంత్రం 6 గంటల తర్వాతే అనుమతి వంటి సూచనలు చేశారు. తాజాగా మద్యం దుకాణాలు గెలుచుకున్న షాపు యజమానులు.. ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే మాట నెగ్గిందని చర్చించుకుంటున్నారు. అన్ని చోట్లా ఇలానే ఉంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ఈక్రమంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వాల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమతివ్వాలని సూచించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులుమునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్‌రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓనర్స్‌కు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకాలు జరపాలని.. అలానే పర్మిట్‌రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే.అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్‌లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించనట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టీచర్లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్

హైదరాబాద్, డిసెంబర్ 3 ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరుపై విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలుతో పాటు, నెల రోజుల పాటు సెలవు లేకుండా గైర్హాజరైన వారిని శాశ్వతంగా తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాని వారిపైనా చర్యలు తీసుకోనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, ఇష్టానుసారంగా సెలవులు పెట్టడంపై పాఠశాల విద్యాశాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ముఖ గుర్తింపు హాజరు (ఈఖీూ) విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల హాజరు, అనధికారిక గైర్హాజరు వివరాలపై విద్యాశాఖ దృష్టి సారించింది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ సోమవారం డీఈవోలతో ఆన్‌లైన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక ఉపాధ్యాయుడు అధికారికంగా సెలవు పత్రం ఇవ్వకుండా, చెప్పా పెట్టకుండా నెల రోజులపాటు విధులకు గైర్హాజరైతే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి అని డీఈవోలకు సూచించారు.

వాస్తవానికి ఒక్క రోజు అనధికార గైర్హాజరుపైనా చర్యలు తీసుకోవచ్చు. అయినప్పటికీ ఉపాధ్యాయులు అనారోగ్యం లేదా ప్రమాదం వంటి సాకులు చెప్పి కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉన్నందున.. నెల రోజుల గడువు తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేసి విచారణ జరిపి తొలగించాలని నిర్ణయించారు. తొలగింపు వివరాలను గెజిట్‌లో కూడా ప్రచురించాలని ఆదేశించారు. గత ఆగస్టు నుంచి అమలులో ఉన్న విధానం ద్వారా టీచర్లు పాఠశాలకు వచ్చిన, వెళ్లిపోయిన సమయం కచ్చితంగా నమోదవుతోంది. ఇప్పటివరకు కేవలం హాజరు అయ్యారా లేదా అనే దానిపైనే దృష్టి పెట్టగా.. ఇకనుంచి ఆలస్యంగా వచ్చే ఉపాధ్యాయులపైనా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అమలుతో కొంత ఆలస్యంగా వస్తా.., ముందుగా వెళ్తా.. అని అడిగే మొహమాటాలు హెచ్‌ఎంలకు తప్పాయని, భవిష్యత్తులో సమయపాలనపై మరింత పకడ్బందీగా చర్యలు ఉంటాయనే భావన ఉపాధ్యాయుల్లో ఏర్పడిందని గెజిటెడ్ హెచ్‌ఎంలు చెబుతున్నారు.దీర్ఘకాలిక సెలవులు తీసుకొని, వాటిని పొడిగించుకోకుండా ఒకటి, రెండేళ్ల పాటు విధులకు హాజరు కాని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ఎక్కువగా విదేశాల్లోని తమ పిల్లలు లేదా భాగస్వాముల వద్దకు వెళ్లేందుకే ఈ సెలవులు తీసుకుంటున్నారు. అలాంటి వారిని గత రెండేళ్లలో సుమారు 50 మందిని విద్యాశాఖ ఉద్యోగం నుంచి తొలగించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని దాదాపు 24 వేల పాఠశాలల్లో 1.15 లక్షల మంది టీచర్లు పనిచేస్తుండగా.. వీరిలో 6,100 మంది డిప్యుటేషన్లపై ఇతర విభాగాల్లో ఉన్నారు. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న మిగిలిన ఉపాధ్యాయులను కూడా గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు డీఈవోలను ఆదేశించారు. ఈ కొత్త నిబంధనల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, హాజరు మెరుగుపడుతుందని విద్యాశాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# తొలి విడత ఏకగ్రీవాలు లెక్క తేలింది
# వికారాబాదలో 16.. జగిత్యాలలో ఒకటి

హైదరాబాద్, డిసెంబర్ 3 తొవిడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈక్రమంలో తొలి విడతలోని మొత్తం పంచాయతీల్లో 5 సర్పంచి, 133 వార్డు స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. అలానే 129 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. ఏకగ్రీవాల్లో ఆదిలాబాద్ అత్యధికంగా 30 సర్పంచ్ స్థానాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఇదిలా ఉంటే తొలి విడతలో భాగంగా 133 వార్డులకు నామినేషన్ దాఖలు కాలేదు. ఇక మిగిలిన 37,179 వార్డులకు 85,428 మంది నామినేషన్లు వేశారు. తొలి విడత నామినేషన్ల పరిశీలన పూర్తయిందితెలంగాణ పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. ఈక్రమంలో తొలి విడత పంచాయతీలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక తొలి విడతలో భాగంగా 4,236 పంచాయతీలకు, 37, 179 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా 5 పంచాయతీలకు, 133 వార్డులకు ఎన్నికలు జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. కారణం ఇక్కడ నామినేషన్లు వేయలేదు.తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక వివరాలు వెల్లడించింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 5 సర్పంచ్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎస్ఈసీ తెలిపింది. అలాగే 133 వార్డుల్లోనూ పోటీకి ఎవరూ ముందుకు రాలేదని.. ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 37, 440 వార్డులకు గాను 133 మినహా మిగతా 37,179 స్థానాలకు.. 85,428 మంది నామినేషన్లు వేశారు.తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 4,236 పంచాయతీల్లో.. 5 మినహా మిగతా 4,231 సర్పంచ్ స్థానాలకు గాను 22,330 మంది నామినేషన్లు వేశారు. ఇదిలా ఉంటే.. 129 సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు వేయడంతో అవి ఏకగ్రీవం కానున్నాయి. నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత ఈ వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించింది.ఈ నెల 3వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి గడువు ఉంది. అలానే రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారంతో ఈ గడువు ముగిసింది. ఇక తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 129 సర్పంచి స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఏకగ్రీవాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు.సర్పంచ్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పంచాయతీల విషయానికి వస్తే.. ఆదిలాబాద్ జిల్లా అత్యధిక ఏకగ్రీవాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో ఏకంగా 30 చోట్ల ఒక్కొక్కరే నామినేషన్లు వేశారు. ఆ తర్వాత స్థానాల్లో వికారాబాద్ (16), నిర్మల్ (9), కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నారాయణపేట, సిద్ధిపేట, నిజామాబాద్ 6 చొప్పున ఉన్నాయి. ఇక కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో 5 చొప్పున ఏకగ్రీవాలయ్యాయి. ఆ తర్వాత ఖమ్మం, రంగారెడ్డి (4), నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి (3), వరంగల్, మంచిర్యాల, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, (2), ఉమ్మడి వరంగల్‌లోని నాలుగు గ్రామాలు, జగిత్యాలఒక్కొక్కటి చొప్పున ఏకగ్రీవం అయ్యాయి.

# మళ్లీ సెంటిమంట

హైదరాబాద్, డిసెంబర్ 3 తెలంగాణ నేతలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విరుచుకుపడుతున్నారు. ఆయన క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు ఈ డిమాండ్ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు దానిని కొనసాగిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై సంచలన ఆరోపణలు చేశారు.

పవన్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వమని.. అనుమతి సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. అసలు పవన్ కళ్యాణ్ కు రాజకీయాలే తెలియని తేల్చేశారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అయితే నిజంగా వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై కోపంతో ఈ వ్యాఖ్యలు చేశారా? లేకుంటే బి ఆర్ ఎస్ ఈ విషయంలో ముందంజలో ఉందని భావించి చేశారా? అన్నది తెలియాల్సి ఉంది.

మొన్నటి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఒక వ్యాఖ్య ఆయన నోటి నుంచి వచ్చింది. అదే ఇంతటి వివాదానికి కారణం అయింది. యధాలపంగా వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్ర జలాలు మూలంగా కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయి. పచ్చటి తోటలు సైతం ఖాళీ అయి అంద విహీనంగా కనిపిస్తున్నాయి. స్థానిక రైతుల విన్నపం మేరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ తోటలను పరిశీలించారు. ఈ క్రమంలోనే కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో కోనసీమ లాంటి అందమైన ప్రదేశం ఉండకపోవడంతో అక్కడి ప్రజలు ఎప్పుడూ బాధపడుతుంటారని.. ఆ దిష్టి తగిలినట్లు ఉందని అర్థం వచ్చేలా మాట్లాడారు. పవన్ కళ్యాణ్ సానుకూల దృక్పథంతోనే ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పై ఎటువంటి వ్యతిరేక భావనతో వీటిని చేయలేదు. అయితే బిఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి అయితే పవన్ కళ్యాణ్ కు బుర్ర లేదు అంటూ సంచలన కామెంట్స్ చేశారు. అటు తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఒంటరిగా పోటీ చేయలేడు కానీ అంటూ వైసిపి ట్యాగ్ లైన్ తో మాట్లాడారు. ఇప్పుడేమో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమాలపైనే మాట్లాడారు. క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో పవన్ కళ్యాణ్ సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరికలు పంపారు. ఆ ముగ్గురు ఎన్నిసార్లు క్షమాపణ చెప్పాలి? అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెబుతారా? అనేది హాట్ టాపిక్ అవుతోంది. ఎందుకంటే పవన్ వ్యతిరేక భావనతో ఆ వ్యాఖ్యలు చేయలేదు. కానీ తెలంగాణ నేతలు మాత్రం దానిని తప్పుపడుతున్నారు. అయితే అదే తెలంగాణకు సీఎం గా వ్యవహరించిన కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీష్ రావు అయితే ఏపీతోపాటు ఏపీ ప్రజలను, ఇక్కడి నేతలను ఉద్దేశించి కారుకూతలు కోశారు చాలా సందర్భాల్లో. ఈ లెక్కన వారితో ఎన్నిసార్లు క్షమాపణ చెప్పించాలి? అయితే ఇప్పుడు ఏకంగా తెలంగాణ మంత్రి స్పందించడంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ప్రారంభం కావడం ఖాయం. ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ స్పందించలేదు. జనసేన నేతలు సైతం పెద్దగా రియాక్ట్ కావడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ కు కూటమి నేతలు కూడా అనుకున్న స్థాయిలో అండగా నిలబడడం లేదు. స్పందిస్తే సెంటిమెంట్ బయటకు.. కచ్చితంగా ఇప్పుడు ఏపీ నుంచి స్పందిస్తే మాత్రం మళ్లీ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించి రాజకీయంగా చలికాచుకోవాలని చూస్తోంది బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఎందుకైనా మంచిది అని కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. ఈ విషయంలో సెంటిమెంటు అస్త్రాన్ని కెసిఆర్ బయటకు తీస్తే మాత్రం.. అందులో తమ ప్రయోజనం పదిల పరుచుకోవాలని కాంగ్రెస్ భావించింది. అందుకే జగదీశ్వర్ రెడ్డి స్పందించిన తరువాత మాత్రమే ఎమ్మెల్యే తో పాటు మంత్రి స్పందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అయితే దీనిపై మౌనమే మేలని పవన్ కళ్యాణ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పైగా తెలంగాణ సమాజం తప్పు పట్టేలా మాత్రం పవన్ వ్యాఖ్యలు లేవు. ఆ వ్యాఖ్యల్లో ఉన్న ద్వందర్థాలతో రాజకీయం చేయాలని చూసింది బి ఆర్ఎస్. జాగ్రత్త పడింది కాంగ్రెస్. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు.

# ఐ బొమ్మ రవికి షాక్..

హైదరాబాద్, డిసెంబర్ 3, తెలంగాణ పోలీసులు ఐ బొమ్మ రవికి చుక్కలు చూపిస్తున్నారు. ఇన్ని రోజులపాటు చిత్ర రంగానికి రవి షాక్ ల మీద షాక్ లు ఇచ్చాడు. ఇప్పుడు అతడికి తెలంగాణ పోలీసులు దిమ్మతిరిగి పోయే విధంగా మాస్టర్ స్ట్రోక్ లు ఇస్తున్నారు. ఇప్పటికే రవిని కొద్దిరోజులుగా తమ కస్టడీలో ఉంచుకున్నారు తెలంగాణ పోలీసులు.. వివిధ అంశాల మీద విచారణ కొనసాగిస్తున్నారు. అతడి వెబ్సైట్ నిర్వహణ.. ఇతర మార్గాల ద్వారా సంపాదించిన సంపాదన.. ఇలా అన్ని విషయాలపై సమాధానాలు రాబట్టారు. కొన్ని విషయాలపై మాత్రం రవి దాటవేత ధోరణి ప్రదర్శించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా వెబ్సైట్లో కొత్త సినిమాలు అప్లోడ్ చేసే విధానం.. ఇతర దేశాలలో ఉన్న సర్వర్లు.. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసి సాగించిన సంపాదన.. ఈ విషయాలపై పోలీసులు ప్రశ్నిస్తే రవి సమాధానాలు చెప్పకుండా దాటవేత ధోరణి ప్రదర్శించినట్టు తెలుస్తోంది. పోలీసులు అడిగిన ప్రతి ప్రశ్నకు తెలియదు, గుర్తుకులేదు, మర్చిపోయాను అనే తీరుగా సమాధానాలు చెప్పినట్టు తెలుస్తోంది. అందువల్లే తెలంగాణ పోలీసులు అతడి దగ్గరనుంచి మరిన్ని వివరాలు రాబట్టడానికి కస్టడీకి సమయం కోరినట్లు తెలుస్తోంది.. అయితే తాజాగా రవిపై పోలీసులు మరో మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసులలో అతడికి 14 రోజులపాటు రిమాండ్ విధించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రవి మంచు విష్ణుకు సంబంధించి కన్నప్ప, దిల్ రాజు సినిమా గేమ్ చేంజర్, నాగచైతన్య సినిమా తండేల్ లను పైరసీ చేసినట్టు తెలుస్తోంది. వారి ఫిర్యాదు మేరకు రవి మీద పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. దీంతో అతడికి నాంపల్లి కోర్టు మరో 14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ఇప్పటికే రవికి బెయిల్ మంజూరు చేయకూడదని.. అలా చేస్తే అతడు విదేశాలకు వెళ్లిపోయి ఆధారాలను తారుమారు చేస్తాడని ప్రభుత్వ తరపు న్యాయవాది న్యాయస్థానానికి విన్నవించారు. అయితే రవికి బెయిల్ మంజూరు చేసే విషయానికి సంబంధించి బుధవారం కోర్టులో విచారణ సాగుతుందని సమాచారం.. అయితే ఇప్పటికే కొంతమంది లాయర్లు రవి తరపున వాదించడానికి సిద్ధమయ్యారు. కొంతమంది ఇదే విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. రవిని అరెస్ట్ చేసిన తర్వాత సోషల్ మీడియాలో అతడికి అనుకూలంగా ఉద్యమం మొదలైంది. పోలీసులు హెచ్చరించినప్పటికీ రవి తరపున ఉద్యమం చేసేవారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా పోలీసులను సైతం సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు.. కొందరైతే రవిని రాబిన్ హుడ్ తరహాలో కీర్తిస్తున్నారు. అతడు గొప్ప పని చేశాడని.. చాలామందికి దూరమైన ఎంటర్టైన్మెంట్ అందుబాటులోకి తీసుకొచ్చాడని వ్యాఖ్యానిస్తున్నారు.

# సెకండ్ కోసం కమలం కసరత్తు

హైదరాబాద్, డిసెంబర్ 3, తెలంగాణ సర్పంచ్ ఎన్నికలపై అన్ని పార్టీలు సీరియస్‌గా ఫోకస్ పెట్టాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలంటే గ్రామాల్లో బలంగా ఉండాలని..సర్పంచ్ ఎన్నికల్లో అప్పర్ హ్యాండ్ కోసం అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే బీజేపీ కూడా తామేం తక్కువ కాదంటోంది. కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ తామేనని చెప్తున్న కమలనాథులు..సర్పంచ్ ఎన్నికల్లో దాన్ని ప్రూవ్ చేయాలని భావిస్తున్నారట.బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించి..2028 ఎన్నికలే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారట. ఇప్పటినుంచే కార్యాచరణ సిద్దం చేసి వాటి అమలుకు నాయకులు సంసిద్ధంగా ఉండాలని డైరెక్షన్స్ ఇచ్చారట. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటితేనే..పార్టీని బూత్ లెవల్‌కు తీసుకెళ్లగలుగుతామని..అందుకోసం సర్పంచ్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారట.తెలంగాణలో బీజేపీకి ఎనిమిది మంది లోక్‌సభ, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఏడుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో బీజేపీ వాటా అంతంత మాత్రమే. ఇప్పటికీ ఆ పార్టీకి సంస్థాగత నిర్మాణం అంత స్ట్రాంగ్‌గా లేదు. అయినా మోదీ వేవ్..బీఆర్ఎస్ క్యాడర్ ఓటమి నైరాశ్యంతో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చాయన్న చర్చ ఉంది. అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడినప్పటి నుంచి కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని..రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నారు కమలనాథులు.కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ బీజేపీ అని ప్రూవ్ చేసుకోవాలంటే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూములుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా వస్తుంటాయ్. అయినప్పటికీ బీజేపీ ఈ స్థానిక ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందట.అధికార కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ తామేనని చెప్పుకోవాలంటే కనీసం సెకండ్ ప్లేస్‌లో అయినా నిలవాలని భావిస్తున్నారట బీజేపీ లీడర్లు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తుల మీద జరగనప్పటికీ అన్ని సర్పంచ్ స్థానాల్లో బీజేపీ మద్దతుదారులను నిలబెట్టాలని అనుకుంటున్నారట. అంతే కాకుండా బీఆర్ఎస్‌ను ఓవర్ కమ్ చేసి రెండో ప్లేస్‌లో నిలవడం ద్వారా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెప్పుకొవాలనుకుంటున్నారట.సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇప్పటికే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో కార్యాచరణను అమలు చేస్తున్నారట. ఇందులో భాగంగానే కేంద్రమంత్రి బండి సంజయ్ బీజేపీ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే పది లక్షల నజరానా ప్రకటించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు నియోజకవర్గాల్లోనే తిష్టవేసి పార్టీకి పట్టున్న దగ్గర గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతున్నారట.ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్‌బాబు వంటి నేతలు తమ నియోజకవర్గాల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని దగ్గర స్వయంగా పార్టీనే రంగంలోకి దిగి అభ్యర్థులను నిలబెట్టడం, అభ్యర్థులు లేని దగ్గర బరిలో ఉన్న స్థానిక లీడర్లకు పార్టీ మద్దతు ఇవ్వడానికి రెడీగా ఉన్నారట. బీఎల్ సంతోష్ చేసిన దిశానిర్దేశం ప్రకారం సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానంలో నిలవాలని పట్టుదలతో పనిచేస్తున్నారట. మరి కమలనాథుల కసరత్తు ఎంతవరకు వర్కౌట్ అవుతుందో.? ఏ మేరకు సత్తా చాటుతారో..వేచి చూడాలి.

## స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్

### -నేడు ఆయన జయంతి




భారత మాజీ రాష్ట్రపతి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్.వెంకట్రామన్ గా ప్రసిద్ధులైన రామస్వామి వెంకట్రామన్ తంజావూరు జిల్లా లోని రాజామాదం అన్న గ్రామంలో డిసెంబరు 4, 1910 వ తేదీన జన్మించాడు. వెంకటరామన్ చెన్నైలోని లయోలా కళాశాల నుండి ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని, చెన్నైలోని లా కళాశాల నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. ఆ తర్వాత 1935లో మద్రాసు హైకోర్టులో, ఆ తర్వాత సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించాడు.భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు, 1942–44 కాలంలో జైలు శిక్ష అను అనుభవించారు.వెంకటరామన్ 1950 లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా, స్వతంత్ర భారతదేశం తాత్కాలిక పార్లమెంటుకు ఎన్నికయ్యారు. తరువాత 1952 నుండి 1957 వరకు, 1977 నుండి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 1957 నుండి 1967 వరకు మద్రాసు (ప్రస్తుతం తమిళనాడు) రాష్ట్రానికి పరిశ్రమలు, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వెంకటరామన్ కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక, పరిశ్రమల మంత్రిగా 1980 నుండి 82 వరకు, రక్షణ మంత్రిగా 1982 నుండి84 వరకు పనిచేశారు. 1984 నుండి 1987 వరకూ భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసాడు. వెంకట్రామన్ జూలై 25, 1987 నుండి జూలై 25, 1992 వరకు రాష్ట్రపతిగా ఉన్నాడు.వెంకట్రామన్ భారత ఉపరాష్ట్రపతిగా, తరువాత భారత రాష్ట్రపతిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా సేవలను అందించి, తన 98 ఏళ్ళ వయస్సులో అనారోగ్య కారణాలతో జనవరి 27 2009న మరణించాడు.

## తెలుగువారికి తరగిపోని మధురామృతం అందించిన గానగంధర్వుడు ఘంటసాల

### -నేడు ఘంటసాల 103వ జయంతి



ఘంటసాల గానం వినగానే తెలుగువారి మది ఆనందసాగరంలో మునకలు వేస్తుంది. ఈ నాటికీ ఘంటసాల పాటతోనే తెలుగునాట ఎన్నో కోవెలలు మేలుకొలుపు పాడుతూ ఉన్నాయి. మాస్టారు గానం చేసిన భక్తిగీతాలు, భగవద్గీత శ్లోకాలు తెలుగువారికి సుపరిచితాలు. ఆ గళంలో జాలువారిన ప్రతీపదం అమృతమయం అవుతుందని తెలుగువారి విశ్వాసం. ఘంటసాల గాత్రం వెలువరించిన గీతాలు ఈ నాటికీ పరవశింప చేస్తూనే ఉన్నాయి... ముఖ్యంగా ఆయన పాడిన భక్తి గీతాలు ఎందరిలోనో ఆధ్యాత్మిక భావం నెలకొల్పుతున్నాయి.ఘంటశాల వెంకటేశ్వరరావు 1922 డిశంబర్ 4న గుడివాడ మండలం చౌటపల్లిలో ఘంటశాల సూర్యనారాయణ, రత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండే భజనలు, కీర్తనలు తండ్రి వెంట పాడుతూ ఉండేవారు. తండ్రి ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో సంగీత గురుకులంలో చేరారు. అక్కడి కట్టుబాట్లను తట్టుకోలేక తిరిగి సొంత ఊరికి వచ్చేశారు. తెలిసిన కొందరు సంగీత విద్వాంసుల ఇళ్ళలో పని చేస్తూ సంగీతం అభ్యసించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పని ఒత్తిడి పెరగడంతో ఆయన సంగీత కళాశాలలో చేరాలని అనుకున్నారు. 40 రూపాయలు విలువ చేసే ఉంగరాన్ని కేవలం రూ.8రూపాయలకు అమ్మి ఆంధ్రలో ఏకైక సంగీత కళాశాలలో చేరారు. అక్కడ ఉంటూ రోజుకు ఒక్కపూట భోజనం చేస్తూ అద్దె కట్టేందుకు డబ్బు లేక ఆ ఊళ్ళో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో తలదాచుకునేవారు. తరచూ ఆ గుడికి వచ్చే పట్రాయని సీతారామశాస్త్రి ఘంటశాల గురించి తెలుసుకుని తన ఇంట ఉచితంగా సంగీత శిక్షణనివ్వడానికి అంగీకరించారు. శాస్త్రి చాలా పేదవారు కావడంతో భోజన వసతి కల్పించడానికి చాలా ఇబ్బందులు పడేవారు. 1942లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండు సంవత్సరాలు అలీపూర్ జైల్లో జైలు శిక్ష అనుభవించారు. 1944 మార్చి4న సావిత్రమ్మతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళిలో తనే కచేరి చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు ఘంటసాల. ఘంటశాలలోని గాన సామర్థ్యాన్ని గుర్తించిన సముద్రాల నాటి మద్రాసులోని రేణుకా ఫిలింస్‌కు తీసుకువెళ్ళి చిత్తూరు నాగయ్య, బి.ఎన్ రెడ్డిలకు ఎదుట పాటకచ్చేరీ చేయించారు. తరువాత ఘంటశాల తన మకాంను పానగల్ పార్కు వాచ్‌మెన్‌కు నెలకు రూ.2/-లు ఇచ్చే ఒప్పందం చేసుకుని అక్కడకు మార్చారు. పగలంతా అవకాశాల కోసం వెతికి రాత్రికి పార్కులో నిద్రించేవారు. చివరికి సముద్రాల అప్పటి మద్రాసు రేడియో కేంద్రంలో లలిత గీతాల గాయకుడి అవకాశాన్ని ఇప్పించారు. పాటలు పాడుతూ సినీరంగంలో చిన్న చిన్న వేషాలు వేసేవారు.1947లో లక్ష్మమ్మ చిత్రానికి సంగీత దర్శకునిగా మారారు. 100 సినిమాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాలకు నిర్మాతగా కూడా వ్యవహించారు. 1969–72 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకునిగా కొనసాగారు. 1970లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది. 1969 నుంచి తరచూ ఘంటశాల అనారోగ్యానికి గురయ్యేవారు. 1971లో ఐరోపా, అమెరికాలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో ఘంటశాలకు గుండెనొప్పి వచ్చింది. హుటాహుటీన అక్కడి ఆసుపత్రికి తరలించారు. అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలనే కోరిక కలిగింది. భగవద్గీత పూర్తి చేసి సినిమా పాటలు పాడుకూడదని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత 1972లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు వంటి హిట్ చిత్రాలకు పాటలు పాడారు. 1969 నుండి ఘంటసాల తరచు అనారోగ్యానికి గురయ్యేవాడు. 1970లో అతనికి పద్మశ్రీ అవార్డు లభించింది. 1971లో ఐరోపాలో, అమెరికాలో ప్రదర్శనలు ఇచ్చి సంగీతప్రియులను రంజింపచేసాడు. 1972లో రవీంద్రభారతిలో ప్రదర్శన ఇస్తున్నపుడు గుండెనొప్పి అనిపించడంతో హాస్పిటల్లో చేరాడు. అప్పటికే మధుమేహంతో బాధపడుతూ ఉన్నాడు. చాలారోజులు చికిత్స అనంతరం హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయ్యాడు.అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలన్న కోరిక కలిగింది. భగవద్గీత పూర్తిచేసిన తర్వాత సినిమా పాటలు పాడకూడదు అనుకున్నాడు. 1973లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు మొదలైన హిట్ చిత్రాలకు పాటలు పాడాడు. 1974 నాటికి అతను ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఆస్పత్రిలో కన్నుమూసాడు.

## నేడు భారత నౌకాదళ దినోత్సవం




భారత దేశంలో నౌకాదళ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబరు 4 వ తేదీన జరుపుతారు.1971 డిసెంబరు 4 భారత నేవీ అతిపెద్ద పాకిస్తానీ నౌకాశ్రయం కరాచి పోర్టుపై మెరుపుదాడి చేసిమూడు ఓడలను ముంచి వేసింది.1971ఇండో–పాక్ యుద్ధం రాత్రి సమయంలో భారత్ చేసిన ఆ దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అని అంటారు. దాని జ్ఞాపకార్థంగా భారతదేశంలో నేవీ డే జరుపుకుంటారు.దేశానికి నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటారు. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. 17 వ శతాబ్దపు మరాఠా చక్రవర్తి, ఛత్రపతి శివాజీ భోంస్లే "భారత నావికా పితామహుడి" గా భావిస్తారు. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్రపరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం యొక్క అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు.ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగుపరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది.ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధనౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. ఈ సందర్భంగా విశాఖ సాగరతీరంలో తూర్పు నౌకాదళం పలు సాహస విన్యాసాలను నిర్వహిస్తుంది.

## వాకర్స్ ను ఢీకొన్న కారు..ఒకరు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు



ఏలూరు ఇంటి నుండి బయలుదేరి మార్నింగ్ వాక్ చేస్తున్న వ్యక్తిని మృత్యువు కారు రూపంలో కబళించింది ఈ ఘటన ఏలూరు రూరల్ శ్రీ పర్రు గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. శ్రీ పర్రు కు చెందిన ఘంటసాల రంగరాజు 55 ఇందుకూరి సుబ్బారావులు ప్రతిరోజు మార్నింగ్ వాక్ చేస్తూ ఉంటారు. అలాగే బుధవారం ఉదయం కూడా మార్నింగ్ వర్క్ చేసేందుకు ఇంటి నుండి బయలుదేరారు. వాళ్లిద్దరూ మార్నింగ్ వాక్ చేస్తుండగా కైకలూరు నుండి ఏలూరు వస్తున్న షిఫ్ట్ కారు వీరిని ఢీకొట్టింది ఈ ఘటనలో రంగరాజు మృతిచెందగా సుబ్బారావు తీవ్ర గాయాల పాలయ్యాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఏలూరు రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు

## జాతీయ రహదారిపై వరద నీరు

### భారీగా ట్రాఫిక్ ఇక్కట్లు

### నిదానంగా కదులుతున్న వాహనాలు

నెల్లూరు చెన్నై నుంచి కలకత్తా జాతీయ రహదారి పై నెల్లూరు జిల్లా కాకుటూరు వద్ద నుండి వెంకటాచలం వరకు నాలుగు వరసల జాతీయ రహదారిలో తూర్పు వైపు జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. దాంతో వాహనాలను పడమటి వైపు వున్న రహదారి పై ఒకే వరుసలో దారి మళ్ళించారు, దీంతో నెల్లూరు వైపు నుండి చెన్నై వైపు వెళ్లే మార్గం మొత్తం ట్రాఫిక్ తో నిండిపోయింది, ఇదే సమయంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద నుండి నెల్లూరు వైపు వచ్చే మార్గంలో సుమారు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి, విక్రమ సింహపురి యూనివర్సిటీ దాటాక ఈనాడు ఆఫీస్ సమీపం లో పడమటి వైపు జాతీయ రహదారిపై సుమారు మూడు అడుగులకు పైగా నీరు చేరింది. దీంతో వాహనాలు తూర్పు వైపు డైవర్షన్ చేశారు. కానీ ఇక్కడ వాహన దారులకు సరైన సమాచారం చెప్పే వారు లేక పోవడం తో జాతీయ రహదారిపై నీరు లోతు తెలియక ముందుకు రావడం తో చిన్న కార్లు బైక్ లు, ఆటో వాళ్ళు కు వాహనాలు లోకి నీరు వెళ్ళి వాహనాలు పాడవడం తో పాటు ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది,దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలి,ఈ వరద ప్రభావం తో జాతీయ రహదారిపై వాహనాలు నిదానంగా కదులుతున్నాయి,కిలోమీటర్లు మేర వాహనాలు నిలిచిపోతూ నిదానంగా కదులుతున్నాయి,భారీ వర్షం ఆగకుండా కురుస్తుండడంతో జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతొంది.

## రైతాంగాన్ని విస్మరించారు

### సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యుడు మధు

తిరుపతి రైతులకు 6300 కోట్లు కేటాయిస్తున్న ప్రకటన, ప్రకటనగానే మిగిలి పోయింది. రైతు భీమా స్కీమ్ 53 లక్షల మందికి ఇస్తామని 46 లక్షల మందికి కుదించారు. అది గాలికి వదిలేశారు. ధరల స్తీరీరణ పూర్తిగా గాలికి వదిలేశారు. రైతాంగం ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యుడు మధు ఆరోపించారు. రూ 20000 అన్నదాత సుఖీభవ ఇస్తమన్నారు కాని విస్మరించారు. మామిడికి రూ 26000 ఇస్తామన్నారు కాని విస్మరించారు. మన రాష్ట్రంలో వరి తర్వాత మొక్కజోన్ వాటికి గిట్టుబాటు ధర పూర్తిగా కుదేలైపొయిం. మార్క్ ఫెడ్ ఇస్తామని మోసం చేశారని అన్నారు.
ఉల్లికి ఎకరాకు 20000 ఇస్తామన్నారు కాని రూపాయికి పడిపొయింది. నెల్లూరు లో మాధక ద్రవ్యాల విక్రయాలు పెంచులయ్య మరణంతో ఎక్కువ అయ్యింది. దిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలి. చెనగ 10000 పంట ధరను 5600 కుదించారు దిని వల్ల రైతులు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కుంటున్నారు. తిరుపతి రైల్వే ప్రయాణీకులు స్టాంపైడ్ అసౌకర్యానికి గురైయే ప్రమాదం ఉంది దాని అరికట్టండని అన్నారు.

## మంథనిలో మహాగణపతికి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం

### -అశోక వనంలో సీత అమ్మవారిని హనుమంతుడు కలిసిన రోజు

మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో బుధవారం 107వ గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం కార్యక్రమాన్ని సహస్ర అభిషేక సమన్వయకర్త మహావాది వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంథని శ్రీ మహా గణపతి వారికి 107 వ గణపతి అథర్వశీర్ష సహస్ర అభిషేకం (వెయ్యి సార్లు),మన్యు సూక్త అభిషేకం 108 సార్లు జరిపించారు. మార్గశీర్ష శుక్ల పక్ష త్రయోదశి పర్వ దినాన్ని హనుమత్ వ్రతం అని కూడా అంటారని ఈ పవిత్ర మైన త్రయోదశి నాడు హనుమంతుడు అశోక వనములో సీతా అమ్మవారిని కనుగొన్న రోజు అని వారు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఇదే రోజు అభిషేకం నిర్వహిస్తున్నారు.తదనంతరం గాయత్రి వైదిక సంస్థ వరంగల్ వారి సౌజన్యం తో దత్త నవరాత్రుల్లో భాగంగా దత్త గుడి లో అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో అవధాని మోహన్ శర్మ, నల్లగొండ శ్రీనివాస్, కొండెల బలరాం, బుర్ర రామకిషన్, రామడుగు మారుతి, రాంపల్లి సదాశివ్, దహగం రజనీకాంత్ శర్మ, యేలిశెట్టి శివ రామకృష్ణ, సువర్ణ మురళి, లోకే రాధ కిషన్, చక్రగారి భూషణ్ రావు,పల్లి దత్తు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన

## గురజాల ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని మరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 79 (71 చెక్కులు 8 ఒూఅ లను) మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ.60,78,711/- (అరవై లక్షల డెబై ఎనిమిది వేల ఏడు వందల పదకొండు) రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు 510 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 4,98,13,986/- (నాలుగు కోట్ల తొంబై ఎనిమిది లక్షల పదమూడు వేల తొమ్మిది వందల యనబై ఆరు) రూపాయలను చెక్కుల రూపంలో యరపతినేని లబ్ధిదారులకు అందజేశారు.

### ఆగిన మెట్రో రైలు..

### టన్నెల్ నుంచి నడిచివెళ్లిన ప్రయాణికులు

చెన్నై చెన్నైలో మెట్రో రైలు మధ్య లోనే ఉన్నట్టుండి ఆగిపోయింది. టెక్నికల్ గ్లిచ్ లో బుధవారం ఉదయం సెంట్రల్ మెట్రో-హైకోర్టు స్టేషన్ల మధ్య సబ్వేపై నిలిచిపోయింది. బోగీల్లో విద్యుత్ సరఫరా బంద్ అయిందని, దాదాపు 10 నిమిషాలపాటు అలానే ఉండిపోయామని ప్రయాణికులు తెలిపారు. దగ్గర్లోని స్టేషన్కు నడిచి వెళ్లాలంటూ కొద్దిసేపటికి అనౌన్స్మెంట్ వచ్చిందని చెప్పారు. తర్వాత ప్యాసింజర్లు టన్నెల్ గుండా నడిచి వెళ్లిపోయారు

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం

హైదరాబాద్ డిసెంబర్ 8 9 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రాష్ట్రాల సీఎం లను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయించారు. స్వయంగా మన రాష్ట్ర మంత్రులు వెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు. ఎవరెవరు ఏ ఏ రాష్ట్రాలకు వెళ్లాలో సీఎం నిర్ణయించారు. ఈ నెల 4 వ తేదీన మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన లేఖలు అందిస్తారు. జార్ఖండ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జమ్మూ కాశ్మీర్ గుజరాత్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంజాబ్ హర్యానా దామోదర్ రాజనర్సింహ , ఆంధ్రప్రదేశ్, కేరళ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కర్ణాటక తమిళనాడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉత్తర ప్రదేశ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజస్థాన్ పొన్నం ప్రభాకర్, చత్తీస్ గడ్ కొండ సురేఖ , వెస్ట్ బెంగాల్ సీతక్క , మధ్యప్రదేశ్ తుమ్మల నాగేశ్వరరావు , అస్సాం జూపల్లి కృష్ణా రావు, బీహార్ వివేక్ వెంకటస్వామి , ఒడిస్సా వాకిటి శ్రీహరి , హిమాచల్ ప్రదేశ్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మొహమ్మద్ అజారుద్దీన్ మహారాష్ట్ర , ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులను ఎంపీ లు ఆహ్వానం అందిస్తారు.

## రైల్వే స్టేషన్ లో పేలుడు..కుక్క మృతి



భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో బాంబు కలకలం రేపింది. బుధవారం ఉదయం రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్ ఫారం పై గుర్తు తెలియని వ్యక్తులు నల్ల సంచిలో బాంబు పెట్టారు. వీధి కుక్క రైల్వే ట్రాక్ పై ఉన్న బాంబు ను కొరకడంతో భారీ శబ్దంతో పేలింది. దాంతో కుక్క అక్కడి అక్కడే మృతి చెందింది. రైల్వేస్టేషన్ లో ఉన్న ప్రయాణికులు భారీ శబ్దం రావడంతో పరుగులు తీశారు. ప్రయాణికుల సమాచారంతో 3వ పట్టణ పోలీసులు రంగప్రవేశం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు జగిలాలతో ఇంకా ఏమైనా బాంబులు ఉన్నాయాని పరిశీలిస్తున్నారు..

## పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను

## పరిశీలించిన: జిల్లా కలెక్టర్ కె. హైమావతి



కోహెడ పంచాయతీ ఎన్నికలు 2025 ప్రక్రియలో భాగంగా కోహెడ మండలంలోని సముద్రాల, బస్వాపూర్ క్లస్టర్ లో మూడవ విడత గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సముద్రాల క్లస్టర్ లో సముద్రాల, చెంచేల్ చెర్వు పల్లి, మైసంపల్లి గ్రామాలు బస్వాపూర్ క్లస్టర్ లో బస్వాపూర్, నాగసముద్రల, పోరెడ్డిపల్లి, బత్తులవానిపల్లి, ఆరెపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.జిల్లాలో రెండు విడతల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి చేశాం. ఈ రోజు నుండి మూడవ విడతలో 9 మండలాలు అక్కన్న పెట, హుస్నాబాద్, కోహెడ, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో 163 గ్రామపంచాయతీలకు, 1432 వార్డులకు, 48 క్లస్టర్ లలో డిసెంబర్ 3 నుండి 05 వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ ప్రక్రియ స్వీకరించాలని తెలిపారు. క్లస్టర్ లో అర్ ఓ, ఏఅర్ఓ లు ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాకే రిసీవ్డ్ స్లిప్ అందజేయాలని తెలిపారు. నామిని అభ్యర్థులు తాకిడి ఎక్కువ ఉన్నట్లయితే రెండు కౌంటర్ లు పెట్టీ నామినేషన్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల దూరంలో మార్కింగ్ చేసి నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని చుట్టూ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## పల్నాడు బాలోత్సవాల్లో తిరుమల ఆక్స్ ఫర్డ్

## విద్యార్థుల అద్భుతమైన ప్రతిభ



పిడుగురాళ్ల, బాలోత్సవాల్లో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో జరిగిన వివిధ పోటీలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా కే. జగదీష్ సైంటిఫిక్ ఎక్స్పరిమెంట్ కి ద్వితీయ బహుమతి సాధించాడు. అలాగే సీనియర్ కథలు చెప్పడంలో లాస్య రెండో బహుమతి సాధించింది. సీనియర్స్ పాటల పోటీలలో పూజిత రెండో బహుమతి సాధించింది. మరియు అమర్ నరేంద్ర మెరిట్ సర్టిఫికెట్ సాధించాడు. తెలుగు పద్యాల విభాగంలో యశస్విని రెండో బహుమతి సాధించింది. హ్యాండ్ రైటింగ్ విభాగంలో సత్యగౌతమి మూడో బహుమతి సాధించింది, మైం షోలో 11 మంది విద్యార్థులు మూడవ బహుమతి సాధించారు. మరియు జానపద నృత్యంలో ఆరుగురు విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. నరసరావుపేట లో జరిగిన పల్నాడు బాలోత్సవాలలో జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు, ప్రిన్సిపల్ నరేష్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాంపల్లి 2BHK కాలనీ లో నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభం

## జిల్లా విద్యాధికారిణి ఐ విజయకుమారితో కలిసి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 3:పేద మధ్యతరగతి పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు.

మంగళవారం కీసర మండల పరిధిలోని, నాగారం మునిసిపాలిటీ లోని, రాంపల్లి 2%దీఎఖ% కాలనీ లో నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారిణి ఐ విజయకుమారితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త లాంఛనంగా ప్రారంభించారు. నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కీసర మండల విద్యాధికారి ఎం జమదగ్ని, కీసర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, చీర్యాలకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, రాంపల్లి 2%దీఎఖ% కాలనికి సంబంధించిన 52 బ్లాక్ల చైర్ పర్సన్స్, స్థానిక ప్రజా ప్రతినిధుల పెద్దల సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్లో అలాట్ చేసిన మూడు హాల్స్లో ఈ పాఠశాలను శ్రీనివాస్ ఎస్ జి టి ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి అయిదవ తరగతి వరకు ముప్పై మంది విద్యార్థులతో ఏర్పాటు చేసామన్నారు. జిల్లా %ూూూ% అయ్యన్న ఇక్కడి వసతులను %MDM% అవకాశాలను పరిశీలించారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్త కాలనీ వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కాలనీలో నివసించే 52 బ్లాక్ల



కుటుంబాల పిల్లల కోసం ఒక కిలోమీటర్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ పాఠశాల లేనందున ప్రభుత్వం విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రభుత్వ నిబంధనల ద్వారా ఈ పాఠశాలని ఏర్పాటు చేశామని, త్వరలో అక్కడే నూతన భవనాన్ని %జూ×=% దాతల ద్వారా వెంటనే నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎక్కడైనా బడి గుడి అభివృద్ధిలో రాజకీయాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా ముందుకి వచ్చి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఒక మంచి భవనం నిర్మించుకుందాం అని తెలిపారు. పేద మధ్యతరగతి పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కావున కాలనీ లో ఉన్న అందరూ తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రైవేట్ బడులలోకి పంపకుండా విధిగా ఈ బడిలోనే పిల్లలను ఎక్కువ సంఖ్యలో చేర్పించగలరని అడిషనల్ కలెక్టర్ కోరారు.

# డిసెంబర్ 26వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** కరీంనగర్ జిల్లా రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 26 వ తేదీ శుక్రవారం రోజున ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ ఆసుపత్రిలో ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహించనున్నారు.

ఆపరేషన్ చేయించుకోవాలనుకునేవారు.

ఆపరేషన్ చేయించుకోవాలనుకునేవారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులు 250 రూపాయలు రక్త పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, ఒక గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుంది.

కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకురావడం జరుగుతుంది. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వబడును.

కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు.

కావలసిన జిరాక్స్ పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు.

పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

డాక్టర్ సంతోష్ కుమార్ 9000302223, లయన్ బచ్చు వంశీకృష్ణ, 9177681744, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్,9704428009 సంపాదించాలని కోరారు.

# హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతం విద్యా వ్యాప్తికి మరిన్ని మౌలిక వసతులు కల్పించండి..

## మంత్రి పొన్నం ప్రభాకర్



ఇక్కడ పాడి పశు సంపద అధికంగా ఉంటుంది.. రైతులకు వ్యవసాయం పాల ఉత్పత్తి మీదనే ఆధారపడతారు.. వారికి చేయూత అందించండి..

హుస్నాబాద్ పట్టణం నాలుగు జిల్లాలకు మధ్యలో ఉంది.. హుస్నాబాద్ కి రింగ్ రోడ్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్న

గౌరవెల్లి ప్రాజెక్ట్ ఈ ప్రాంత రైతాంగానికి వర ప్రదాయిని గత 10 సంవత్సరాలుగా కుర్చీ వేసుకొని కడతామని ప్రగల్భాలు పలికారు అది అక్కడే ఉంది ప్రజా పాలన ప్రభుత్వం లోనే దానికి ముందు అడుగులు పడుతున్నాయి

మీ నేతృత్వంలో వచ్చే సీజన్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా ప్రతి పల్లెకు నీళ్ళు అందించేందుకు మీరు చేస్తున్న కృషికి ధన్యవాదాలు.

# హైదరాబాద్ లో నిర్వహించే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రాష్ట్రాల సీఎం లను ప్రత్యేకంగా స్వయంగా మన రాష్ట్ర మంత్రులు వెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు.

**డిసెంబర్ 8 9 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రాష్ట్రాల సీఎం లను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయించారు. స్వయంగా మన రాష్ట్ర మంత్రులు వెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు. ఎవరెవరు ఏ ఏ రాష్ట్రాలకు వెళ్లాలో సీఎం నిర్ణయించారు. ఈ నెల 4 వ తేదీన మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన లేఖలు అందిస్తారు**

**జారండ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**జమ్మూ కాశ్మీర్ గుజరాత్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**పంజాబ్ హర్యానా దామోదర్ రాజనర్సింహా**
**ఆంధ్రప్రదేశ్, కేరళ కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**కర్ణాటక తమిళనాడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**ఉత్తర ప్రదేశ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**రాజస్థాన్ పొన్నం ప్రభాక**
**చత్తీస్ గడ్ కొండ సురేఖ**
**వెస్ట్ బెంగాల్ సీతక్క**
**మధ్యప్రదేశ్ తుమ్మల నాగేశ్వరరావు**
**అస్సాం జూపల్లి కృష్ణా రావు**
**బీహార్ వివేక్ వెంకటస్వామి**
**ఒడిస్సా వాకిటి శ్రీహరి**
**హిమాచల్ ప్రదేశ్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్**
**మొహమ్మద్ అజారుద్దీన్ మహారాష్ట్ర**
**ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులను ఎంపీ లు ఆహ్వానం అందిస్తారు.**



# కన్నుల పండువ గా జ్వాల తోరణం



శ్రీకాళహస్తి డిసెంబర్ 3 శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో కన్నుల పండువ గా జ్వాల తోరణం కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలో చొక్కాణి ఉత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితి ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది చొక్కాణి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న శ్రీ కాళహస్తీశ్వరాలయం. కొన్ని తమిళ సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తిరుణ్ణవమలై లో పౌర్ణమి సందర్భంగా అగ్నితో అభిషేకించటం ఆనవాయితీ ఈ ఆనవాయితీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా తరాల నుంచి నిర్వహిస్తున్నారు ఈ ఉత్సవాన్ని. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. తమిళ కార్తీక మాసంలో కైలాసనాధుడు జ్వాల తోరణం గా కన్పిస్తాడన్న అంశానికి నిదర్శనంగా చొక్కాణి ఉత్సవాన్ని నిర్వహించారు. అయితే ఈ కాలిన కట్టెల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ కాలిన కట్టెలు ఇంటి లో పెట్టుకుంటే ఎలాంటి భయాలు దరి చేవన్న నమ్మకం భక్తులో చోటు చేసుకుంది దీంతో భక్తులు కాలుతున్న తాటాకులకు తీసుకెళ్లడానికి పోటీ పడడంతో ఆలయ సెక్యూరిటీ భద్రతను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ బాపి రెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కోలా ఆనంద్ కుమార్, సతీమణి విశాలాక్షి వేద పండితులు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ పార్టీ నుండి నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

వనపర్తి. గత అభివృద్ధినీ ఆదరించిన ప్రజలకు అండగా నిలబడతా..ప్రతిపక్ష పార్టీగా నాలుగు సర్పంచు స్థానాలు సాధించడం ప్రజల ఆశీర్వాదం...ఇది శుభ పరిణామం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి.మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున మేము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.మా పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజల సమస్యల పట్ల స్పందించామని ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీయే మాకు అండ అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారనిఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి మరియు గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు.

మొదటి దశలో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్లు కొడవత్ శాంతి (భర్త: కొడవత్ కృష్ణ నాయక్)గ్రామం: కర్నె తండా, మండలం: ఘన్పూర్రెండోసారి ఏకగ్రీవ విజయంకేతావత్ చంద్రమ్మ (భర్త: ముదావత్ పందు)గ్రామం: కోతులకుంట తండా, మండలం: ఘన్పూర్ ముదావత్ కవిత (భర్త: ముదావత్ శంకర్)గ్రామం: అముదాలకుంట తండా, మండలం: గోపాలపేటబంగారయ్యగ్రామం: లక్ష్మీదేవిపల్లి, మండలం: గోపాలపేటగ్రామిణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని మా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తాం అని మరొక్కసారి ఏకగ్రీవం చేసిన గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ కార్యాచరణ ప్రణాళిక పై గ్రామ సభ

పత్తికొండ మండలంలో గ్రామ కార్యాచరణ ప్రణాళిక పై గ్రామ సభలు పత్తికొండ మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారిగారు రాముడు సమన్వయంతో "రైతన్నా ? మీకోసం" కార్యాచరణ ప్రణాళిక గ్రామ సభలు నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వం సూచించిన ఐదు సూత్రాలపై రైతులకి అవగాహన కల్పించడం జరిగింది అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో ప్రభుత్వం అందించే శాఖాపరమైన పథకాలపై రైతులకు వివరించడం జరిగింది అలాగే రైతులకి సాగు చేస్తున్న పంటలను మరియు ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలను ఎరువులను పనిముట్లని పండ్ల తోటల పెంపకాలు మరియు పశువులు కోళ్ల పెంపకాలపై రైతులకి వివరించడం జరిగింది రెవిన్యూ గ్రామం ప్రకారంగా గ్రామ భౌగోళిక సాగు విస్తీర్ణం పై మరియు సాగు చేస్తున్న పంటల వివరాలను 2025 26 రబీ కాలానికి మరియు 2026 27 ఖరీఫ్ రబీ కాలానికి రైతు సేవ కేంద్రం వారిగా కార్యాచరణ ప్రణాళిక అను తయారు చేయడం జరిగినది రైతులకి ఏకపంట కాకుండా మిశ్రమ పంటలను సాగు చేసే విధంగా మరియు ప్రత్యామ్నాయ పంటలను అధిక దిగుబడిచే పంటలను సాగు చేయాలని సూచించడం జరిగింది అలాగే రైతులకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని మరియు తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను ఎంచుకోవాలని తెలియజేయడం జరిగింది ఉద్యాన శాఖ అందించే ఉల్లి పంట మిరప పంట టమాట వంటి కూరగాయల పెంపకం పై సబ్సిడీ ద్వారా ఇచ్చేటువంటి కలెక్షన్ సెంటర్లు మరియు కోల్డ్ స్టోరేజ్ లను మరియు ఉల్లి సాగు పై విత్తనం ఎంపికపై మరియు మార్కెట్ మొదలగు వాటిపైన జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణారెడ్డి రైతులకు వివరించడం జరిగింది రైతులకి సబ్సిడీ ద్వారా స్ప్రింగ్ డ్రిప్పు వంటిఉపయోగించుకోవాలని తెలియజేశారు అలాగేపశువైద్యాధికారిని మాట్లాడుతూ పాల ఉత్పత్తికి పాడి మరియు కోళ్ల మేకల పెంపకం మరియు గోకులం షెడ్ల పైన ప్రభుత్వం అందించే పథకాలను పై రైతులకు తెలియజేశారు వచ్చే సంవత్సర కాలానికి రైతులకి ప్రభుత్వం అందించే పథకాలపై సంబంధిత శాఖ అధికారులను సంప్రదిస్తే వారికి ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి సబ్సిడీ పథకాలను అందజేసే విధంగా కార్యచరణ ప్రణాళిక లో చర్చించడం జరిగిందిఅలాగే ఈ కార్యక్రమంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి మహానీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంగా రైతులకు వీక్షింపజేయడం జరిగింది.సభలో రబీ 2025, మరియు ఖరీఫ్ అండ్ రబీ 2026-27 సీజన్ల కార్యాచరణ ప్రణాళికపై చర్చిస్తూ, రైతుల నుండి విలువైన సూచనలు సేకరించడం జరిగింది.హోసూరు గ్రామంలో కార్యక్రమానికి పత్తికొండ మార్కెట్ యాడ్ చైర్మన్ మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాంబశివ రెడ్డి గ్రామ సర్పంచి ఎంపీటీసీల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్ హాజరైనారు అలాగే అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలోని సర్పంచులు ఎంపీటీసీలు మరియు గ్రామ పెద్దలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని వార్డ్ మెంబర్ అభ్యర్థి మమతగోవర్ధన్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, పట్లూర్ స్థానిక ఎన్నికల్లో మమత గోవర్ధన్ నామినేషన్ వేయడం జరిగింది గోవర్ధన్ 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ సమావేశాల్లో ముందుండి జెండాలు కట్టడం యూత్ నీ ఐక్యపరచడం కాంగ్రెస్ వైపు నడిపించడం సమావేశాల్లో పూర్తిగా సహకరించడం ఇలా అన్ని రకాల పనుల్లో వారు కాంగ్రెస్ పార్టీలో ముందుండి చేయడం గమనించిన పెద్దలు ఆయన చేసిన కృషికి ఫలితంగా ఈరోజు మమతా గోవర్ధన్ కి వార్డు మెంబరు అవకాశం కల్పించినందుకు గోవర్ధన్ ఎంతగానో కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని భారీ మెజార్టీతో గెలిచి ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో సంక్షేమ పథకాలలో ముందుండి ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు బాధ్యతగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు అలాగే మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను

# వృద్ధుడి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 3(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన బాబు మియా,మంగళవారం రాత్రి మృతి చెందాడు.. అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్ కే ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులుసనగారి కొండల్ రెడ్డి,బాబు మియా,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. బాబు మియా,అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపించారు.. బుధవారం సొసైటీ చైర్మన్ సనగారి ప్రవీణ్ రెడ్డి
స్థానిక లిమాజీ సర్పంచ్ మనీల సురేశ్ కుమార్ యాదవ్,గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు.. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, హరికిషన్ రెడ్డి, సురేశ్, చిరంజీవి రెడ్డి, మల్లా రెడ్డి, సంగయ్య, శేఖర్, ఆల మ్, కృష్ణ, శివయ్య,, జైపాల్ తదితరులు పాల్గొన్నారు..

# పట్లూర్,కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాఅభివృద్ధి పరుశురాం ను గెలిపిద్దాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/పట్లూర్ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని యూత్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకుడు పృథ్వీరాజ్ మాజీ ఎంపిటిసి రాజుతెలిపారు కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు వెనువెంటనే రానై ఉన్నాయని మనం అందరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పరు శురాంను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారు పాలించే దిశగా మన గ్రామానికి ఎస్టీ రిజర్వేషన్ రావడం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు ముఖ్య ప్రతినిధులు మర్పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ మాజీ ఎంపిటిసిలు సురేష్ మహేందర్ రాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరుశురాం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పృథ్వీరాజ్,నపారి సుఖేందర్, నందు ప్రకాష్, సీనియర్ నాయకురా లు నీలమ్మ గోవర్ధన్, సురేష్, గోపాల్, నవీన్ అజయ్, అరవింద్, కిరణ్, బబ్బులు, సీనియర్ నాయకులు పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# హార్వెస్టర్ ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలు



**మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 03 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి శివారులోని ముత్తేబుచ్చయ్య పల్లె గ్రామ సమీపంలో నిన్న సాయంత్రం హార్వెస్టర్ ఢీకొని బలరావుపేట గ్రామానికి చెందిన దుర్గం మల్లేష్ అనే 48 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మెంగని మధుకర్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. మృతుడు మల్లేష్ మధుకర్ణి బైక్ పై ఎక్కించుకొని కోర్విచల్మా గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి బాకీ ఉన్న డబ్బుల నుండి కొంత డబ్బు అప్పగించి వస్తుండగా ముత్తే బుచ్చయ్య పల్లె వద్ద హార్వెస్టర్ వాహన డ్రైవర్ తన వాహనాన్ని సడన్ గా బ్రేక్ వేయడంతో వెనకాల ఉన్న వీరు ఇరువురు బైక్ను ఆపగా హార్వెస్టర్ డ్రైవర్ తన వాహనాన్ని నిర్లక్ష్యంగా రివర్స్ తీసుకురాగా ఈ ప్రమాదం జరిగింది. మృతుని కొడుకు దుర్గం సాయికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెటిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

# ఏకాగ్రా ఇంటర్ నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ డిసెంబర్ 20-21 తేదీలలో హైదరాబాద్ లో ప్రారంభం..




ఈ నెల 20-21 తేదీలలో ఏకాగ్రా ఇంటర్ నేషనల్ ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హాలులో ప్రారంభం కానుంది. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో. ఏకాగ్రా ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్ వైస్ చైర్మన్, సీనియర్ పాత్రికేయుడు, ఫిల్మ్ మేకర్, నంది అవార్డు గ్రహీత షరీఫ్ మహమ్మద్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి టోర్నమెంట్ జరుగుతోందని, భారీ మొత్తాన్ని 22 లక్షల 22 వేల 222 రూపాయలను ప్రైజ్ మనీగా విజేతలకు ఇవ్వ నున్నట్టు చెప్పారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనడానికి 5 వేల రూపాయలు ఎంట్రీ ఫీజుగా నిర్ణయించినట్టు చెప్పారు. ఇంటర్నేషనల్ మాస్టర్ లకు, గ్రాండ్ మాస్టర్లకు, వుమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్లకు, ఉమెన్ గ్రాండ్ మాస్టార్లకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని కూడా ఆయన చెప్పారు. క్రీడాకారులు 5 వేల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చివరితేదీ డిసెంబర్ 15. అపరాధ రుసుము వెయ్యి రాపాయలు కలిపి 6 వేల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి డిసెంబర్ 18 వ తేదీ చివరి తేది. కాగా క్రీడాకారులు ఆన్ లైన్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి మా వెబ్సైట్ www.EKAGRA CHESS ACADEMY.COM లో లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని షరీఫ్ మహ్మద్ అన్నారు మరిన్ని వివరాలకు ౦91 7981358105, ౦91 626




464 64 22, ౦91 7842843999 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్ ను ప్రైమ్ 9 TV తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నెదర్లాండ్ కు చెందిన టివల్ కోవు సెరిజ్, రష్యాకు చెందిన సవ్ చెంకో బోరిస్, బల్గేరియాకు చెందిన పెట్రోవ్ మరియన్, భారత్ కు చెందిన రాయ్ చౌదరి సప్తర్షిలాంటి గ్రాండ్ మాస్టార్లు ఈ టోర్న మెంట్లో పాల్గొంటారు అని ఆయన తెలిపారు. చదరంగంలో విశ్వ విజేతలను అందించడమే ఏకాగ్రా చెస్ అకాడమీ లక్ష్యమని.. యువతను ప్రోత్సహించడానికి 2020లో ఏకాగ్రా చెస్ అకాడమీ ఏర్పాటు చేసి ఇప్పటి వరకు వేలాదిమంది క్రీడా కారులకు శిక్షణ ఇచ్చినట్టు టోర్నమెంట్ డైరెక్టర్ గిరీష్ రెడ్డి చెప్పారు. 2022లో నిర్వహించిన ఏకగ్రా ఫిడే రేటెడ్ ఓపెన్ టోర్నమెంట్లో గ్రాండ్ మాస్టార్లు, ఇంటర్ నేషనల్ మాస్టార్లతో సహా 13 వందలకు పైగా క్రీడాకారులు పాల్గొన్నట్టు గిరీష్ రెడ్డి తెలిపారు.

చెస్ అన్ని వయసుల వారు ఆడే క్రీడ అని ఈ ఆటలో వారికి తగిన మెళకువలు క్రమశిక్షణ, సూచనలు ఇస్తే వారు రానున్న రోజుల్లో మేటి క్రీడాకారులుగా, అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో విజయాలను సాధించేలా తీర్చి దిద్దడమే ఏకాగ్రా ధ్యేయమని గిరీష్ రెడ్డి చెప్పారు. తెలంగాణ క్రీడాకారులు గ్రాండ్ మాస్టార్లుగా ఎదగడానికి తమ అకాడమీ శిక్షణ ఇస్తుందని,ఈ టోర్నమెంట్లో గెలు పొందిన విద్యార్థులు తమ సంస్థ నిర్వహించే ఏకాగ్రా చెస్ స్కాలర్ ఎంపికకు అర్హులని గిరీష్ రెడ్డి చెప్పారు.

వుమెను ఆర్గనైజింగ్ సెక్రటరీ సౌమ్య జాను మాట్లాడుతూ తమ సంస్థ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని టోర్న మెంట్లను నిర్వహించనున్నదని చెప్పారు. ప్రపంచంలో తెలివైన ఆటగా ప్రసిద్ధి కెక్కన్ చెస్ తో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, జ్ఞాపక శక్తి పెరుగుతాయని కూడా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్,నితిన్,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ కు సన్మానం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 03 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో, ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, అందోల్ నియోజకవర్గం నుండి, రాంసన్ పల్లి,గ్రామానికి చెందిన, జిల్లా వికలాంగుల ప్రెసిడెంట్ మన్నె పోచయ్య, అందరి ఆశీర్వాదంతో అవార్డు సన్మానం అందుకున్నారు.....

# ముఖ్యమంత్రి హిందూ వ్యతిరేక విధానాలు విడనాడాలి. వేములవాడ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలను వేములవాడ బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. హిందూ దేవుళ్ళపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్ర అభ్యంతరకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హిందుత్వ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని రామకృష్ణ దుయ్యబట్టారు. హిందువులలో ఐక్యత లేదన్న భావనతో మైనార్టీ ఓట్లను ఏకపక్షంగా రాబట్టుకోవాలనే ఆశతో రేవంత్ రెడ్డి ఈ విధంగా మాట్లాడారు. మరొకసారి హిందూ దేవుళ్ళపై గాని, హిందువులపై గాని ఇలాంటి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే కోరుకునే ప్రసక్తే లేదని ప్రతాప రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

# తమిళనాడు రాజకీయాల వల్లే తాను హిందీ భాష నేర్చుకోలేకపోయిన కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎల్ మురుగన్

వారణాసి డిసెంబర్ 3 తమిళనాడు రాజకీయాల వల్లే తాను హిందీ భాష నేర్చుకోలేకపోయినట్లు కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎల్ మురుగన్ అన్నారు. ఢిల్లీకి వచ్చిన తర్వాత తాను హిందీ భాష నేర్చుకున్నట్లు చెప్పారు. హిందీ భాష నేర్చుకోవడం తన హక్కు అని ఆయన అన్నారు. వారణాసిలో జరిగిన కాశీ తమిళ సంఘం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

# పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు,ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని,తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.ఎన్నికల కోసం ఉపయోగించబోయే ప్రజా భవనాలు,విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవు,పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందని,దండేపల్లి, హాజీపూర్,జన్నారం, లక్షెట్టిపేట మండలాలకు ఈ నెల 10వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 11వ తేదీ (పోలింగ్ రోజు),బెల్లంపల్లి, భీమిని,కన్నెపల్లి, కాసిపేట,నెన్నెల, తాండూర్,వేమనపల్లి మండలాలకు ఈ నెల 13వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం),14వ తేదీ (పోలింగ్ రోజు), భీమారం,జైపూర్, చెన్నూరు,కోటపల్లి, మందమర్రి మండలాలకు ఈ నెల 16వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం),17వ తేదీ (పోలింగ్ రోజు) లలో సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పై పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

# నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 : రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ



నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ,ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు,అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు.ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి విడత సర్పంచ్ ఎన్నికలు..
## నేడు తుది సమరం షురూ ! .......
## ఉపసంహరణ గడువు బుధవారం నాటితో పూర్తి....
## డిసెంబర్ 11న తొలి విడుత పోలింగ్, అదే రోజు ఫలితాలు...

రాజన్న సిరిసిల్ల తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం తుది దశకు చేరుకుంది.తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల, ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3 నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో, ఎన్నికల బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాను అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు.నామినేషన్ల పరిశీలన, అప్పీళ్ల ప్రక్రియ అనంతరం నేడు ఉపసంహరణతో ఎన్నికల చిత్రణ పూర్తిగా స్పష్టం కానుంది.. మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాల పరిధిలోని 85 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలు 748 వార్డ్ సభ్యుల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.అయితే,నామినేషన్ల పరిశీలనలో కొన్ని పత్రాలు తిరస్కరణకు గురికావడం, మరికొందరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో, సాయంత్రం 3గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా వివరాలను రిటర్నింగ్ అధికారులు (ఆర్.ఓ.) ప్రకటించనున్నారు.పలు గ్రామాల్లో ముఖ్య పార్టీల మద్దతుదారులు బరిలో ఉండగా, కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థులు కూడా బలమైన పోటీని ఇస్తున్నారు. ఉపసంహరణ తర్వాత పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల వివరాలను కూడా అధికారులు వెల్లడించే అవకాశం ఉంది. తొలి విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 11, గురువారం పోలింగ్ జరగనుంది.పోలింగ్ సమయం: ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్దే ఓట్లులెక్కించి, వెంటనే ఫలితాలను.ప్రకటించనున్నారు ఫలితాల వెల్లడి అనంతరం గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో ఉప సర్పంచ్‌ను ఎన్నుకుంటారు పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ రోజు తుది జాబితాప్రకటనతో ప్రచారం మరింత వేడెక్కనుంది పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ గెలుపు కోసం తదుపరి వ్యూహాలను రూపొందించుకోవడంలో నిమగ్నమయ్యారు.

# నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 03 : రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి




క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు,అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు.ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో నిరుపేదలకు రగ్గుల పంపిణీ.

## గొప్ప మనసుతో రగ్గుల పంపిణీకి సహకారం అందించిన సాఫ్ట్వేర్ ఉద్యోగిని.




వేములవాడ టౌన్, (ప్రజాబలం), మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు వేములవాడ వాస్తవ్యులు మధు ప్రత్యూష హైదరాబాద్ నందు ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్ట్వేర్ టీం మేనేజర్ గా పనిచేస్తూ గత మూడు సంవత్సరాలుగా తన జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని చలికాలంను దృష్టిలో పెట్టుకొని రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో యాచక వృత్తి చేస్తూ జీవించే వారికి, మరియు పేదలకు రగ్గులు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రగ్గుల పంపిణీకి సహకారం అందించిన ప్రత్యూషను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ అభినందించారు. ఈ రగ్గుల పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ రవీందర్, ప్రతాప నటరాజు, ముప్పిడి శ్రీధర్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, ఉడుతల కిషన్ మరియు వంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.:రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో నిరుపేదలకు రగ్గుల పంపిణీ.

గొప్ప మనసుతో రగ్గుల పంపిణీకి సహకారం అందించిన సాఫ్ట్వేర్ ఉద్యోగిని.
వేములవాడ టౌన్, (ప్రజాబలం), మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు వేములవాడ వాస్తవ్యులు మధు ప్రత్యూష హైదరాబాద్ నందు ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్ట్వేర్ టీం మేనేజర్ గా పనిచేస్తూ గత మూడు సంవత్సరాలుగా తన జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని చలికాలంను దృష్టిలో పెట్టుకొని రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో యాచక వృత్తి చేస్తూ జీవించే వారికి, మరియు పేదలకు రగ్గులు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రగ్గుల పంపిణీకి సహకారం అందించిన ప్రత్యూషను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ అభినందించారు. ఈ రగ్గుల పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ రవీందర్, ప్రతాప నటరాజు, ముప్పిడి శ్రీధర్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, ఉడుతల కిషన్ మరియు వంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటను క్వింటాలు 12 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి....

కేంద్ర ప్రభుత్వం పత్తిలో తేమ 12 శాతము నుండి 20 శాతానికి పెంచి సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలి.....
ఈనెల 10న ఆస్పరిలో జరిగే రోడ్ల దిగ్బంధనం కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాక..
దేవనకొండ లో జరిగిన సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పిలుపు..

దేవనకొండ డిసెంబర్ 3 రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిసెంబర్ 10న జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాల్లో జరుగు నిరసనలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవనకొండ సీపీఐ కార్యాలయం నందు సీపీఐ నాయకులు వై.శేఖర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ... జిల్లాలో అధిక వర్షాలు, తుఫానులు కారణంగా రైతులు పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని పేర్కొన్నారు.రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పత్తిలో తేమ 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే షరతులను తొలగించి, పత్తిలో 20 తేమ శాతం ఉన్నప్పటికీ,సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10 న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ గారు పాల్గొంటారని, కనుక ఆస్పరిలో జరుగు నిరసన కార్యక్రమంలో రైతు సోదరులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, సహాయ కార్యదర్శి సి.బజారి, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కందప్ప, పట్టణ సహాయ కార్యదర్శులు వి.రాజశేఖర్,కృష్ణ,మండల కార్యవర్గ సభ్యులు కిష్టన్న,పెద్ద రంగన్న,భూపేష్,భాస్కర్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్.రామాంజనేయులు, నల్ల చలమల శాఖ కార్యదర్శి ఎర్రి స్వామి కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర కుంకనూరు శాఖ కార్యదర్శి గోపాల్ సిపిఐ మండల నాయకులు లక్ష్మన్న దస్తగిరి రఫీ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకై చలో ఢిల్లీ.

## స్థానికంగా 42 శాతం, చట్టసభలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బడ్జెట్లో బిసి వాటాకై బీసీల డిమాండ్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘ అధ్యక్షులు పొలాస నరేందర్.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ డిసెంబర్ 8, 9, తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాన్ని, అలాగే డిసెంబర్ 10వ తేదీన ఢిల్లీలో జరుగు ఓబీసీ జాతీయ సదస్సును సైతం విజయవంతం చేయుటకు గాను, బుధవారం రోజున వేములవాడ బీసీ సాధికారిత సంఘం, ఉత్తర తెలంగాణ జిల్లాల కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ ఢిల్లీలో జరప తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను వివరించి చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు.

బీసీలకు రాజ్యాంగ పరంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42% స్థానిక ఎన్నికలలో, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దేనని అందుకు కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు పూర్తి బాధ్యత వహించాలని, అంతేకాకుండా బీసీ జనాభా రాష్ట్రంలో, దేశంలో 60 శాతం వరకు ఉన్నందున బీసీలకు చట్టసభలో 50% రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వంలో బీసీల సంక్షేమానికి ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర, కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో డిసెంబర్ 8, 9,10 తేదీలలో జరుగు కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పొలాస నరేందర్ కోరారు.

ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాలలో బీసీ ఓట్లతో గెలుపొందిన రాష్ట్ర, జాతీయ పార్టీల ఎంపీలు 16 మంది పార్లమెంట్లో బీసీ బిల్లుల ఆమోదంపై పార్లమెంటును స్తంభింపజేసి, బీసీల పట్ల తమ చిత్త శుద్ధిని నిర్మించుకోవాలని నరేందర్ డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు చింతలకోటి రామస్వామి గౌడ్, ఉయ్యాల భూమయ్య గౌడ్, కత్రోజు ప్రభాకర్, బుర్ర దశ గౌడ్, ఓన్నారపు శ్రీనివాస్, ఆసంపల్లి దేవయ్య, బుర్ర శ్రీనివాస్, తూము రాజు, నాయి బ్రాహ్మణ రాజు, ముద్రకొల గణేష్, పిప్పరి శ్రీకాంత్, కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.


# రాహుల్ గాంధీ తెలంగాణ ఇస్తేనే..

# నీకొక పొలిటికల్ పర్సనాలిటీ వచ్చింది కేటీఆర్

## నిప్పులు చెరిగిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి




**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ డిసెంబర్ 3 బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకురాహుల్ గాంధీ గురించి కేటీఆర్ నువ్వు మాట్లాడటం ఆపకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదురుకోవలసి వస్తుందని జగ్గ రెడ్డి హెచ్చరించారు.రాష్ట్ర విభజన కాంగ్రెస్ కి నష్టం అని నేను చెప్పినా... నష్టం జరిగినా తెలంగాణ ఇవ్వాలని డిసైడ్ అయ్యాం అని చెప్పాడు రాహుల్ గాంధీనేను ..సోనియా గాంధీ డిసైడ్ అయ్యాం.. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని రాహుల్ గాంధీ చెప్పారురాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. తెలంగాణ ఇస్తున్నాంతెలంగాణ ను రాజకీయ కోణంలో చూడటం లేదన్నారు రాహుల్ గాంధీఅది.. రాహుల్ గాంధీకి ఉన్న విజన్విజన్ తో కూడుకున్న. నాయకుడు అంటే రాహుల్ గాంధీ విజన్ ఉన్న నాయకుడు రాహుల్ గాంధీపద్నాలుగేండ్ల కిత్రం తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ యువకులు..ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన రాహుల్ గాంధీ.. విజన్ లేదని విమర్శిస్తవా..?నీకంటూ రాజకీయ విలువలు ఉన్నాయా..?కేటీఆర్ కొంత పద్ధతి లో ఉంటాడు అనుకున్నా... కానీ నొటికి ఏది వస్తె అదే మాట్లాడతావు అని ఇవాళ కనపడిందినేను చట్టసభలకు వచ్చాను అంటే కేసీఆర్ వల్లనేనాకు రాజకీయ విలువలు ఉన్నాయి కాబట్టే గాంధీ భవన్ వేదికగా నేను ఈ విషయం చెప్తున్ననీకు రాజకీయ విలువలు ఉంటే..తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకు రాహుల్ గాంధీ గురించి కేటీఆర్ నువ్వ మాట్లాడటం ఆపకపోతే.. నేను కేసీఆర్ గురించి మాట్లాడతా కెసిఆర్ గురించి అనేక విషయాలు బయట మాట్లాడాల్సి వస్తదిరాష్ట్రం ఇచ్చిన రోజు పూల వర్షం కురుస్తుంది రాజకీయంగా నష్టం జరుగుతుంది అని నేను రాహుల్ గాంధీతో అన్నప్పుడుఫరవాలేదు...రాజకీయంగా నష్టం జరుగుతుంది అని అన్నారు. నాకు సోనియా గాంధీకి తెలుసుఅయినా ఇచ్చిన మాట..ప్రజల ఆకాంక్షల కోసం తెలంగాణ ఇస్తున్నాం అని రాహుల్ గాంధీ అన్న మాటలకు నేను... జెట్టి కుసుమ కుమార్ సాక్ష్యం. అది రాహుల్ గాంధీకి ఉన్న విజన్ ...కమిట్మెంట్. రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్ పై విజన్ లేదు అని కేటీఆర్ అంటున్నాడు. కేటీఆర్ వయసుకు మించి మాటలు మాట్లాడుతున్నాడురాహుల్ గాంధీ నీ విమర్శించే పర్సనాలిటీ కేటీఆర్ ది కాదు . కేటీఆర్..నువ్వు మాజీ సీఎం కేసీఆర్ కొడుకువిరాజకీయ పోరాటంలో మీరు బెనిఫిట్ పొందారు కానీ...త్యాగాలు చేసిన కుటుంబం కాదు . రాహుల్ గాంధీ కుటుంబం .. ఆస్తులు...ప్రాణ త్యాగాలు చేసింది . మీకు..రాహుల్ గాంధీ కుటుంబానికి ఉన్న తేడా తెలుసుకో. రాహుల్ గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్ కి లేదు. రాహుల్ గాంధీ ఎంత గొప్పోడో చెప్తా. తెలంగాణ విభజన చేయొద్దు అని రాహుల్ గాంధీకి చెప్పిన . మా ప్రజలు అమాయకులు . ఏపీ లీడర్స్ రాజకీయంగా చనిపోతారు అని చెప్పిన . పార్టీ ఔట్ అవుతుంది అని రాహుల్ గాంధీకి చెప్పిన . మీరు తెలంగాణ ఇస్తే అధికారం ఇవ్వరు ప్రజలు అని చెప్పిన . పూలు వేస్తారు కానీ పవర్ రాదని చెప్పిన. నువ్వు సీఎం కొడుకువు అయ్యావు అంటే..రాహుల్ గాంధీ బిక్ష . కేసీఆర్ తెలంగాణ కి సీఎం అయ్యాడు అంటే.. రాహుల్ గాంధీ బిక్ష అన్నారు.. ప్రజలు ఎవరైనా సాయం చేస్తే... గుర్తు పెట్టుకుంటారు. తెలంగాణ లో అధికారం రాదు.. ఏపీ లో పార్టీ చనిపోతుంది అంటే కూడా రాహుల్




# ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కొత్త పాలకవర్గ ప్రమాణస్వీకారం



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్03 (ప్రజాబలం)**ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కొత్త పాలకవర్గ సభ్యుల్ని ప్రమాణ స్వీకారం. యూనియన్ పెద్దలు గౌరవ సలహాదారులు నరేంద్ర మరో గౌరవ సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేంద్ర కొత్త పాలకవర్గ సభ్యుల్ని ప్రమాణ స్వీకారం చేపించారు ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు ప్రెసిడెంట్ గా కిషన్ ఉపాధ్యక్షులు పాషా సెక్రటరీగా షేక్ జానీ ఉపాధ్యక్షులు 1 గిరి ఉపాధ్యక్షులు 2 భద్రం ట్రెజరర్1 గా సైదులు ట్రెజరర్ 2 రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ 1 నామాల నరసింహారావు జాయింట్ సెక్రెటరీ 2 హనుమంతు ఈసీ మెంబర్స్ గా వడ్లకొండ శీను శ్రీకాంత్ వెంకటేష్ అంజి ఫయాజ్ దిలీప్, హలీం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ కిషన్ మాట్లాడుతూ గ్రూప్ అభివృద్ధి కోసం గ్రూపులో ఉన్న సభ్యులకి ఏ సమస్య వచ్చినా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు భారీ ఎత్తున హాజరు కావడం జరిగినది ప్రమాణస్వీకారం అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మిత్రులు అభిమానులు పాల్గొన్నారు

# ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరికాదు..

# సంచార్ సాథీపై వెనక్కి తగ్గిన కేంద్రం

న్యూ డిల్లీ డిసెంబర్ 3 అన్ని మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్ ని తప్పనిసరిగా ముందుగానే ఇన్‌స్టాల్ చేయాలంటూ మొబైల్ ఫోన్ తయారీ కంపెనీలకు జారీచేసిన ఆదేశాలపై కేంద్రం వెనక్కు తగ్గింది. మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్ ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేసింది.కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై సెల్‌ఫోన్ కంపెనీలతోపాటు నిపుణుల నుంచి వ్యక్తిగత గోప్యతకు సంబంధించి తీవ్ర ఆందోళనలు, ప్రభుత్వ నిఘా ఉంటుందన్న భయాందోళనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ పౌరులపై నిఘా పెట్టేందుకే ఈ యాప్ తెస్తోందని ఆరోపించాయి. ఇది ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. విపక్షాల విమర్శల నేపథ్యంలో సంచార్ సాథీ యాప్ ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరికాదని స్పష్టం చేసింది.సంచార్ సాథీ యాప్‌పై కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇప్పటికే స్పష్టతనిచ్చిన విషcం తెలిసిందే. సంచార్ సాథీ యాప్ యాక్టివేట్ చేసుకోవడం కేవలం ఐచ్ఛికం మాత్రమేనని, ఇది తప్పనిసరి కాదని ఆయన ప్రకటించారు. అంతేగాక ఈ యాప్‌ని ఎవరైనా తొలగించుకోవచ్చని కూడా ఆయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన ఈ సైబర్ సెక్యూరిటీ యాప్ ఎటువంటి నిఘా పెట్టడం కాని కాల్ మానిటరింగ్ కాని చేయబోదని స్పష్టం చేశారు. అంతేకాదు సంచార్ సాథీ సేఫ్టీ యాప్‌తో స్నూపింగ్ జరగదని కూడా స్పష్టం చేశారు. సైబర్‌సెక్యూర్టీ యాప్‌ను కొత్త డివైస్‌లను ప్రీలోడ్ చేయాలని స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో వస్తున్న ఆరోపణలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. ప్రజల రక్షణ కోసమే ఆ యాప్‌ను తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com